120

120

భారత కమ్యూనిస్టుపార్టీ

# సెంట్రల్ ప్లీనం రిపోర్టు

[ 1943 ఫిబ్రవరి 14—24 ]

8/2/1943

OFFICE OF THE REGISTRAR OF BOOKS
26 APR 1943
MADRAS

1914/19.

ప్రజాశక్తి కార్యాలయం
:: బెజవాడ ::

30-37

# భారత కమ్యూనిస్టుపార్టీ

# సెంట్రల్ ప్లీనం రిపోర్టు

[ 1943 ఫిబ్రవరి 14–24 ]

OFFICE OF THE REGISTRAR OF BOOKS
26 APR 1943
MADRAS

★

ప్రజాశక్తి కార్యాలయం
:: బెజవాడ ::

ప్రజాశక్తి ప్రచురణ మార్చి' 43

అరణాలు క్రాంతి ప్రెస్, తెనాలి.

# కేంద్రకమిటీ ప్లీనం రిపోర్టు

## 14—2—43 నుండి 24—2—43 వరకు

1941 జూను 22 వ తేదీన హిట్లరు సోవియటు యూనియనుమీద దాడి జరపడంతో ప్రజాయుద్ధకాలం ఆరంభమయింది. డిశంబరులో జపాను రావడంతో యుద్ధసమస్య మనఎదుట మరింత తీవ్రంగా వచ్చింది. కమ్యూనిస్టుపార్టీ దేశస్వాతంత్ర్య సంపాదనకు ఆకాలానికి అనుగుణంగా ఉండే ఈక్రింది మూల (basic) నినాదాన్ని ఇచ్చింది.

జాతీయైక్యతను సాధించి జాతీయప్రభుత్వాన్ని సంపాదించాలి; దేశాన్ని ఫేసిస్టుదాడినుండి రక్షించాలి. జాతీయైక్యతకు పునాది వివిధజాతుల స్వయంనిర్ణయ సూత్రాన్ననుసరించి సాధించే కాంగ్రెసు—లీగు ఐక్యత.

### జాతీయ సంక్షోభము

1942 ఆగస్టు 9 వ తేదీన కాంగ్రెసు నాయకుల అరెస్టుతో ఆరంభమయిన దశ (Period) జాతీయ సంక్షోభదశ అని పిలువబడుతుంది. ఆగస్టు 9 తో ఆరంభమయినదశ ప్రజాయుద్ధకాలంలో ఒకభాగం మాత్రమే! అందువల్ల ప్రజాయుద్ధకాలానికి ఇవ్వబడిన మూల నినాదంలో మార్పురాలేదు. కాని ఆమూల నినాదానికి అనుబంధించి ఈదశకు సరిపోయే మరికొన్ని సహాయక నినాదాలు ఇవ్వబడినవి. అవి ప్రభుత్వ నిర్బంధవిధానాన్ని నిలుపుచేయడానికి, గాంధీజీ తదితర జాతీయనాయకులను విడుదల గావించడానికి ప్రజా ఐక్యత సాధించాలి.

విధ్వంసక చర్యలు అరాజకచర్యలనుండి దేశభక్తులయొక్క ప్రజలయొక్క దృష్టిని మరలించి, జాతీయైక్యతా కార్యక్రమంలోకి తీసుకురావాలి.

1942 సెప్టెంబరులో సమావేశమయిన కేంద్ర కమిటీ ప్లీనం ప్రజాయుద్ధకాలాన్ని జాతీయ సంక్షోభదశను సింహావలోకనంచేసి, ఇదివరకు ఇవ్వబడిన నినాదాలను నూతన పరిస్థితుల కనుగుణ్యంగా పునరుద్ఘాటించింది. అంతేగాక ఈ నినాదాలను ఆచరణలోకి తేవడానికి, జాతీయైక్యతా ఉద్యమం సాగించడానికి స్పష్టమైన కార్యక్రమం ఇచ్చింది; పార్టీ నిర్మాణానికి సంబంధించిన, (1) కమ్యూనిస్టుపార్టీని ప్రజాపార్టీగా నిర్మించాలి (2) పార్టీ నాయకత్వాన్ని తిరిగిశిక్షణ, తర్ఫీదు 'ఎడ్యుకేటు'

చెయ్యాలి. (3) పార్టీ యూనిట్లను పార్టీ పద్ధతుల్లో పనిచేయించాలి అనే మూడు నినాదాలను గూడ ఇచ్చింది.

## 1943 ఫిబ్రవరి ప్లీనం

మనదేశం 1942 ఆగస్టు 9 వ తేదీన ఆరంభమయిన జాతీయ సంక్షోభా న్నుండి బయటపడలేదు. అంతేగాక గాంధీజీ ఉపవాసంతో నూతనరూపం(Phase) దాల్చింది. ఈస్థితిలో మనం ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో ఒక్క పెద్ద అంగ ముందుకువేయడమో, లేక దీనిలో ఇంకా లోతుగా మునిగిపోవడమో జరుగు తుంది. అందువలన అక్టోబరుప్లీనం ఇవ్వబడిన నినాదాలు ఎంతవరకు అమలు జరి గాయో పరిశీలించి, ఈపరిస్థితి కనుగుణ్యమైన నూతన బాధ్యతలను ఇయ్యడమే ఈ ప్లీనంయొక్క ఉద్దేశం. అంతేగాని నూతననినాదాలు ఇచ్చుటగాదు.

# జాతీయ సంక్షోభంయొక్క వివిధ రూపాలు (Phases)

## (1) దేశభక్తుల ప్రజల ఆకస్మిక తిరుగుబాటు.

ప్రభుత్వం బొంబాయిలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు కమిటీ తీర్మానాన్ని సాకుగా తీసుకొని అగష్టు 9 వ తేదీన కాంగ్రెసు నాయకులను అరెస్టు చేసింది. దానితో దేశభక్తులు ప్రజలు ఉద్రేక పూరితులై అరాజక చర్యలు ప్రారంభించారు. ఈ రకమైన తీవ్రమైన చర్యలద్వారా కొద్దికాలంలోనే ప్రభుత్వాన్ని లొంగదీయ గల మని ఆశించారు. ప్రభుత్వాన్ని లొంగదీయడమో లేక చావడమో అనే ఉద్రేకంతో దేశభక్తులున్నారు.

సామ్రాజ్యవాదులు జాతీయోద్యమాన్ని నాశనంచేయ సమకట్టారు.

మన పార్టీసభ్యులు అగస్టు ఘటనలు రానున్నవని ముందు గ్రహించక పోవుటవలన, రాజకీయ నినాదాలతో ప్రచారమారంభించలేదు. ప్రజలకు పోలీసులకు మధ్య నిలబడ్డాం. దేశభక్తులు ఉత్పత్తిని కుంటుపరచకుండా చూడగలిగాం. కార్మిక వర్గానికి రాజకీయ చైతన్యం కల్గించి, చాలవరకు సమ్మెలలో పాల్గొనకుండా చేసి ఉత్పత్తిని సాగించేటట్లు చేశాం. జాతీయ పెట్టుబడిదార్లు బొంబాయి కార్మిక వర్గాన్ని సమ్మెల్లోదింపడానికి 40 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారని బొంబాయి కమిటీ



కార్యదర్శిచెప్పాడు. అయినప్పటికీ బొంబాయికార్మికవర్గం పార్టీపాలసీ వెనుక నిల బడింది. సంక్షోభంయొక్క ఈ రూపంలో పార్టీమొత్తంమీద రాజకీయంగా దెబ్బ కాచుకునే (defensive) లోనే ఉండిపోయింది.

ప్రభుత్వం మనలను కాంగ్రెసుయొక్క పంచమాంగదళమనీ, దేశభక్తులు బ్రిటిషు సామ్రాజ్యవాదుల పంచమాంగదళమనీ ప్రచారంచేశారు. రాయిస్టుపంథా ననుసరించేటట్లు చేయడానికి పార్టీమీద తీవ్రనిర్బంధ విధానాన్ని ప్రభుత్వం అమలు జరిపింది. పార్టీ తన ప్రత్యేకపంథాను వదలివేసి పోరాటంలో కలిసేటందుకు, లేక పోతే ప్రజలలో పలుకుబడి ధ్వంసం చేసేటందుకు కాంగ్రెస్ నిందా పూరితమైన ప్రచారాన్ని సాగించింది. కామ్రేడ్ జోషీ ప్రభుత్వం వద్దనుండి 2 లక్షల రూపా యలు లంచం తీసుకున్నాడనీ, పార్టీ సాధారణసభ్యులు పొలిట్ బురోమీద తిరుగు బాటు చేస్తున్నారనీ అభూతకల్పన లెన్నో ప్రచారం చేయబడినాయి. కాని మన పార్టీపంథాయే నిజమైన జాతీయపంథా అగుటవల్ల, పార్టీసభ్యుల శక్తిసామర్ధ్యాలవల్ల కార్మికవర్గానికి పార్టీయెడల ఉన్నవిశ్వాసంవల్ల రెండు వైపులనుండి వచ్చిన దెబ్బ లను తట్టుకోగలిగింది మనపార్టీ.

ఆంధ్రరాష్ట్రంలో పై జెప్పిన విధంగా ప్రజలకు పోలీసులకు మధ్య నిల బడుటవలన అరాజకచర్యలు తీవ్రంగా జరిగిన గుంటూరు, పశ్చిమ గోదావరిజిల్లాల్లో పార్టీసభ్యులు చాలమంది పార్టీముఖ్యులు అరెస్టుగావించబడి పార్టీ పెద్దనష్టాన్ని పొందింది.

## సంక్షోభం రెండవరూపం

1942 సెప్టెంబరుకు దేశభక్తుల ఆకస్మిక తిరుగుబాటు క్రమంగా తగ్గడం మొదలు పెట్టింది. పంచమాంగదళం వారైన ఫార్వర్డుబ్లాకు, కాంగ్రెసుసోషలిస్టులు, ట్రాట్స్కీవాదులు జాతీయ బురఖాను వేసుకొని, జాతీయోద్యమానికి నాయకత్వం వహించారు. (పంచమాంగదళం వారంటే విధ్వంసకార్యక్రమాన్ని కొనసాగిం చుతూ జపానుదాడికి ఎదురుచూస్తూ కూర్చునేవారు) దాదాపు కాంగ్రెసునాయకు లందరూ జైళ్ళలో పెట్టబడ్డారు. మిగిలిన కాంగ్రెసు యువకులు ఈ పోరాటంలో ముందుకువచ్చిన యువకులు పంచమాంగ దళములో వివిధ ముఠాలవారు అందరూ కలసి తాత్కాలికమైన కమ్యూనిస్టు వ్యతిరేక సంయుక్తసంఘటనను ఏర్ప రిచారు. పార్టీకివ్యతిరేకంగా అనేక అబద్ధాలు ప్రచారంచేశారు.

అయినప్పటికీ ఈఉద్యమం 1921, 1930–32 సత్యాగ్రహోద్యమాలవలె ప్రజలను స్వాతంత్ర్యంవైపుకు తీసుకుపోయేఉద్యమంగాదు. ఈఉద్యమం ఇప్పుడు దేశానికున్న మిలిటరీ రక్షణలను నాశనంచేసి, దేశంలో అరాజకం వ్యాపింపజేసి ప్రజల్లో ఒకభాగానికి మరొక భాగానికి అంతర్యుద్ధం వచ్చేటట్లుచేస్తూ దేశాన్ని ఫేసిస్టు దాస్యానికి బలిజేస్తుంది. గనుక ఈఉద్యమం విచ్ఛిన్నమయ్యే అంకురాలు దానిలోపలనే ఉన్నవి. కనుక ఈఉద్యమం పోనుపోను ప్రజలను ఐక్యపరచలేకపోవడమేగాక విచ్ఛిన్నమయింది. పైగా పోరాటవాదులలో తాత్కాలికంగా ఏర్పడిన ఐక్యత రాజకీయ భావాలమీద ఏర్పడిన ఐక్యతగాదు. కేవలం కమ్యూనిస్టు వ్యతిరేక ఐక్యత మాత్రమే. కాంగ్రెసు వాదులు దేశస్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నామనుకొంటున్నారు. పంచమాంగదళంవారు జపాను అనుకూలురు. ప్రజాఉద్యమం తగ్గిపోవడంతో పంచమాంగదళంవారు కాంగ్రెసు యువకులను చిన్నచిన్న దళాలుగా ఏర్పరచి ప్రజలను భయపెట్టి సమ్మెలు చేయించడానికి మిల్లులలోనూ, కాలేజీలలోను, వర్కుషాపులలోను, సినిమాలు రైలుస్టేషనులలోనూ బాంబులు పెట్టడం, ప్రభుత్వ భవనాలమీద బాంబులువేయడం మొదలుపెట్టారు. సామ్రాజ్యవాదులమీద ఆరంభమయిన ఈఉద్యమం చివరకుప్రజలకు వ్యతిరేకంగా తిరిగింది. ఈ పరిస్థితుల్లో కేంద్రకమిటీ ప్లీనం సమావేశం సెప్టెంబరులో జరిగింది. పంచమాంగదళంవారి ఈచర్యలకు వ్యతిరేకంగా జాతీయైక్యతా ఉద్యమాన్ని ప్రారంభించడానికి ప్లీనం నినాదమిచ్చింది. పార్టీసభ్యులు జాతీయైక్యతా ఉద్యమ నినాదాలను ప్రజా సామాన్యంలో తీవ్రంగా ప్రచారంచేశారు. కామ్రేడ్ జోషి కాంగ్రెసు జండా పంచమాంగదళంవారి హస్తాల్లోపడి ఏవిధంగా మలినమవుతోందో ఒక వ్యాసం వ్రాశాడు. పోరాటవాదులలో ఉన్న ఐక్యత విడిపోవ మొదలుపెట్టింది. దేశభక్తులు ఈ పద్ధతులవల్ల స్వాతంత్ర్యం రాదని గ్రహించారు. పంచమాంగదళంవారికి దేశభక్తులకు మధ్య లంకె తెంపివేయగలిగాం. కాని దేశభక్తులందరినీ మన పంథా స్వీకరించేలా చేయలేకపోయాం. కొద్దిమందిని పార్టీ వైపుకు ఆకర్షించాం. గాంధీ వాదులు కొంతమంది సత్యాగ్రహం చేసి జైలుకువెళ్ళారు. చాలమంది నిస్పృహజెంది రాజకీయాలనుండి విరమించారు. పంచమాంగదళంవాళ్ల రాజకీయ బురఖాతొలిగిపోయింది. ఇంక వారు పార్టీని రాజకీయ నినాదాలతో వ్యతిరేకించలేరు. కనుక బెంగాలు మొదలైనచోట్ల కమ్యూనిస్టులనుచంపడం, మాక్స్వెల్-కామ్రేడ్ జోషి సంభాషణమీద కామ్రేడ్ జోషి పార్టీసభ్యులకు ఒక సర్క్యులరు వ్రాసినట్లుగా ఒక దొంగ సర్క్యులరును సృష్టించి భారతదేశమంతటా ప్రచారంచేశారు. దానిలో పైకి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ చాటుగా ప్రభు



త్వానికి సహాయంచేయడానికి కామ్రేడ్ జోషి ఒడంబడిక చేసుకున్నట్లు, మాక్స్వెల్ 2 లక్షల నిధికై ప్రకటనచేయమని కామ్రేడ్ జోషికి సలహాచెప్పినట్లు ఇంక మరెన్నో అభూతకల్పనలున్నవి.

సామ్రాజ్యవాదులు జాతీయోద్యమాన్ని అణచివేశామనే అహంభావంతో దౌర్జన్యవిధానాన్ని ఇంకా తీవ్రతరంజేసి, పంచమాంగదళంవారికి సహాయపడ్డారు.

ఆంధ్రరాష్ట్రంలో కాంగ్రెస్‌వాదులు, రంగాముఠావారు, కృష్ణాజిల్లా ఫార్వర్డుబ్లాకువారు, పార్టీనుంచి వెళ్ళగొట్టబడిన అన్నాప్రగడకామేశ్వరరావు, భూపతికోటేశ్వరరావు మొదలైనద్రోహులు అంతాముఠాగట్టిఎన్నోఅబద్ధప్రచారాలుచేశారు. ప్రజాశక్తి, పీపుల్సు వార్ పత్రికలను కొనవద్దని ప్రజల్లో ప్రచారంచేశారు. అయినా ప్రజాశక్తి 3,000 నుండి 10,000 వరకూ పెరిగింది. బందరు, గుడివాడ, బెజవాడ, కాకినాడ, గుంటూరు మొదలైనచోట్ల జాతీయ విద్యార్థిసంఘాలు, కృష్ణా గుంటూరు జిల్లాల్లో కొన్ని జాతీయ యువజనసంఘాలను స్థాపించారు. రైతుసంఘాల్లో చేరవద్దని ప్రచారంషేశారు. అయినా 60,000 మంది రైతుసంఘ సభ్యులు ఆంధ్రరాష్ట్రంలో చేరారు. కామ్రేడ్ చంద్రం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘంపేరిట పంచమాంగదళంవారు ఎట్టి దుష్కార్యాలు చేస్తున్నారో తెలుపుతూ వ్రాసినవ్యాసం దేశభక్తులకండ్లు కొంతవరకూ తెరిచింది. పార్టీ సాగించిన జాతీయైక్యతా ప్రచారంవల్ల పంచమాంగదళంవారికి, దేశభక్తులకు మధ్య లంకెతెగింది. వారేర్పరచిన సంఘాలు చాలవరకు మూలబడ్డాయి.

## జాతీయ సంక్షోభంయొక్క మూడవరూపం-ఆహారసంక్షోభం

జాతీయసంక్షోభం ఈ రూపం 1942 డిసెంబరులో దాల్చింది. ఈ ప్రపంచ యుద్ధారంభంనుండీ పరిశ్రమలన్నీ యుద్ధపరికరాలు తయారుచేయుటకే ఉపయోగపడుటవలన ప్రజల జీవితావసరాలకు కావలసిన వస్తువులకు కొరతఏర్పడింది. అందువలన పెట్టుబడిదార్లు ఈ వస్తువులను ఎక్కువ ధరలకమ్మి అధికలాభాలు సంపాదించేవారుగా (Profiteers) తయారయ్యారు. ఆగస్టు 9 తరువాతనుంచీ వీరు ఈ వస్తువుల నిలువజేసే దొంగలు (hoarders) గా తయారయ్యారు. ఈ విధంగా ఈ వస్తువులకు కరువు మరీఎక్కువ అయ్యేటట్లుచేసి, ప్రజలను దోపిడిచేయ మొదలుపెట్టారు. ఆగస్టు 9 నుండి ఈ వస్తువులు దొరకకుండాచేసి అత్యధిక లాభాలు సంపాదించి అరాజకం ప్రబలేటట్లు చేయడంగూడ దేశభక్తిగా పరిగణింపబడటం మొదలుపెట్టింది.

ప్రభుత్వం అధిక ధరలను అరికట్టడానికి ధరల కంట్రోలు పెట్టారు. కాని ఈ జీవితావుసర వస్తువులను సప్లయి చేయుటనుగూడా తమ అధీనమందుంచుకొని రహదారి సౌకర్యాల నేర్పరచి అవుసర వస్తువులను వివిధ ప్రాంతాలకు సప్లయయ్యే ట్లు చూడలేదు. కనుక ఈ వస్తువులను పెట్టుబడిదార్లు నిలువజేసి దాచివేశారు. ఈ పరిస్థితులు ఈ విధంగా పెరిగిపోయి 1942 డిసెంబరుకు ఆహారపదార్థాల కరు వుగా పరిణమించింది. ప్రజలు ఆందోళనచేసినప్పుడు ధరలమీద కంట్రోలుమాత్రం పెడుతుంది. కాని వస్తువులస్టాకులు తన అధీనంలో ఉంచుకోలేదు గాన, ధరల కంట్రోలును అమలు జరుపలేదు. పెట్టుబడిదార్లు వస్తువులను మార్కెట్టునుండి మాయంచేసి, సంక్షోభం తీసుకువచ్చినపుడు కంట్రోలును తీసివేస్తుంది. ఈ సంక్షో భాన్ని పరిష్కరించడానికి జాతీయ ప్రభుత్వమవుసరం.

పెట్టుబడిదార్లు ఈ విధంగా వస్తువులను దాచివేయడానికి మారుపెత్తుగా ప్రభుత్వం తనకు కావలసిన వస్తువులను (ధాన్యం, కాగితం వగైరా) రైతులు, పెట్టుబడిదార్లనుండి లాగుకొని ఇష్టమొచ్చిన ధరలను ఇవ్వడం మొదలుపెడు తున్నది. ఇందువలన అసలు దేశంయొక్క ఆర్థిక విధానమే నాశనమయ్యేస్థితికి వచ్చింది. సామ్రాజ్యవాదులు మనదేశాన్నుండి లాభాలు గుంజడమునకు (exploitation) బదులు, దోపిడివిధానం (spoilation) అమలుజరుప మొదలు పెట్టారు: జాతీయోద్యమాన్ని నాశనంజేయడానికి పూనుకోవడంవల్ల జాతీయ ఆర్థిక విధానాన్నే నాశనంచేసే పరిస్థితులు కలిగాయి. అగష్టు రాజకీయ సంక్షోభంతో దేశ భక్తులు కొంతమంది, ప్రజాసామాన్యం మాత్రమే జాతీయసంక్షోభంలోకి వచ్చారు: ఈ ఆహార సంక్షోభంతో 40 కోట్ల ప్రజాసామాన్యంజాతీయ సంక్షోభంలోకి వస్తారు.

పట్టణాలలో ఆహారపదార్థాలకోసం దుకాణాలముందు గుంపులుగూడటం, దోపి డీలు, పోలీసుల లాఠీచార్జీలు నిత్యదృశ్యాలయిపోయినాయి. ఇట్టి పరిస్థితుల్లో రాజ కీయంగా వేరుచేయబడిన పంచమాంగ దళానికి మరొకచక్కని అవకాశం దొరి కింది. వీరు "ఆకలిద్వారా ప్రజలను విప్లవంలోకి తీసుకురావాలి." అనే నినాదం ఇచ్చారు. పెట్టుబడిదార్లు ఆహారపదార్థాలు దాచివేయడాన్ని సమర్థించారు. ప్రజలను లాటీలకు, పోలీసులమీద తిరుగుబాట్లకు ప్రోత్సహించారు. సామ్రాజ్యవాదులు ప్రజల నుండి పూర్తిగావేరుపడ్డారు. జాతీయ ప్రభుత్వంయొక్క అవశ్యకత ఇంకా తీవ్రమయింది.

ఈ పరిస్థితుల్లో దేశానికి రెండే మార్గాలున్నవి. ఒకటి ప్రజలు పంచమాంగ దళం వారి కుతంత్రాల్లోబడి దోపిడీలు దోయడం, ప్రజలు- దుకాణదారుల మధ్య, రైతులు కూలీలమధ్య, కార్మికులు మిల్లుయజమానులమధ్య అంతర్యుద్ధాలు, దేశంలో అరాజకం, జపానుదాడి, ఫేసిస్టు దాస్యం. రెండవది ప్రజలను ఆహారసమస్యమీద ఐక్యపరచి, ఆహారసమస్యను పరిష్కరించి, దేశస్వాతంత్ర్యాన్ని సంపాదించడం.

మనపార్టీ ఆహారసమస్యను తీసుకొని, ఆహారసమస్య పరిష్కరించడానికి అన్నిపార్టీలు ప్రజలు ఐక్యమయి ఆసమస్యను పరిష్కరించకపోతే వచ్చే హానిని, ఆహారం సంపాదించే మార్గాలనుగూర్చి దేశమంతటా ప్రచారంచేసింది. ఆహార సమస్యను పరిష్కరించడానికి అన్నిపార్టీలను, ప్రజలను ఎలా ఐక్యపరచగలమో, తద్వారా జాతీయైక్యత నెలా సాధించగలమో ప్రచారంచేసింది. చౌకడిపోలవద్ద క్రమపద్ధతిని ప్రవేశపెట్టి లూటీలు, లాఠీచార్జీలు ఆపింది. బెంగాలు, మహారాష్ట్రంలో ధులియా, జలగాం మొదలైన ఎన్నోచోట్ల కాంగ్రెసు, హిందూమహాసభ ముస్లిమ్ లీగులను ఐక్యపరచి, ఆహారకమిటీలు స్థాపించి, ఆహారసమస్యను కొంతవరకు పరిష్కరించింది.

ఆహారపదార్థాలు లభించకపోవుటవలన, వాటి ధరలు విపరీతంగా పెరిగి పోవుటవలన కార్మికులు అకస్మాత్తుగా సమ్మెలుచేశారు. ఈ సమ్మెలకు నాయ కత్వం వహించి, కార్మికులను ఐక్యపరచి వీరికి ఇతర ప్రజల సానుభూతిని సంపా దించి, వీరి కోర్కెలు నెరవేరేలాచేశారు. కార్మికసంఘాలు అదివరకే బలంగా ఉన్నచోట్ల సమ్మెలు అవుసరంలేకుండానే కార్మికుల నైక్యపరచి ప్రభుత్వాన్ని, యజ మానులనూ లొంగదీశారు. ఈవిధంగా ఉత్పత్తికి అతి కనీసమైన నష్టం మాత్రమే జరిగేటట్లుచేసి, పంచమాంగదళం వారి కుతంత్రాలను భగ్నంచేశారు.

ఆంధ్రరాష్ట్రంలో మొత్తంమీద ఆహారసమస్య మిగతారాష్ట్రాలంత తీవ్రంగా లేదు. కారణం ముఖ్యంగాఆహారపదార్థాలు పండించే రాష్ట్రమవడమే. రాయలసీమలో కొన్ని ప్రాంతాలు, నైజాములో మహబూబు నగర్ జిల్లాలోను పండలుపోయి కరువు ఏర్పడింది.

మన రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు డెల్టా ప్రాంతాల్లో ప్రతిసంవత్సరం ఊడ్పులు కోతల మధ్య కరువుగానే ఉంటుంది. అగష్టు ఘటనలు ఆరోజుల్లోనే జరి గాయి. కొన్నిచోట్ల పార్టీ కామ్రేడ్స్ ధాన్యం వసూలుచేసి కూలీలకు అప్పుగా ఇప్పించారు. పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి జిల్లాలలో కూలీలు దోపిడీలు చేశారు. అందువల్ల ఈ దోపిడీలు మొదలైనవి డిసెంబరుకు పూర్వమే జరిగిపో నాయి. మొత్తంమీద ఆహారపదార్థాలు దొరకకపోవడ మనేది ఆంధ్రరాష్ట్రంలో లేదు. ధరలు మాత్రం ఎక్కువగా పెరిగినవి. ఆంధ్రరాష్ట్రంలో కామ్రేడ్స్ ఆహార

సమస్యనుగూర్చి జనరలుగా ఆందోళన జరిపినా, ఇతర రాష్ట్రాలలోవలె ఆహార
కమిటీలు ఏర్పరచడంగాని, వాలంటీర్ల ద్వారా చౌక డిపోలవద్ద గుంపులను సర్దడం
గాని చేయలేదు. ఇప్పుడిప్పుడు కృష్ణా గుంటూరు జిల్లాలలో చౌకడిపోలవద్ద పనిచే
స్తున్నారు.

## కలకత్తా, తూర్పు బెంగాలుపై విమానదాడులు

స్టాలిన్‌గ్రాడువద్ద విజయవంతమైన సోవియటు తిరుగుదాడివల్ల ఫేసిస్టు
ప్రభుత్వాల నాయకురాలైన జర్మను ప్రభుత్వం దెబ్బకాచుకొనే స్థితికి వచ్చింది.
అందుచే ఫేసిస్టు ప్రభుత్వాల కూటమియే దెబ్బకాచుకునేస్థితికి వచ్చింది. జర్మనీ
కాకేసను, పర్షియా, బెలూచిస్థానుగుండాను, జపాను బర్మామీదగా భారతదేశంమీదికి
దూకి, అడక త్తెరలో నొక్కివేయాలన్న జపాను జర్మనీల ప్లాను భగ్నమయింది.
రెడ్ఆర్మీ తాత్కాలికంగా భారతదేశాన్ని ఫేసిస్టు అడక త్తెరనుండి తప్పించింది.
భారతప్రజలను ఐక్యపరచి, జాతీయప్రభుత్వాన్ని సాధించి, 40 కోట్ల భార
తీయులు ఫేసిస్టు వ్యతిరేకయుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొంటానికి ఒక మహదవ
కాశాన్ని రెడార్మీ భారత కమ్యూనిస్టుపార్టీకి ప్రసాదించింది.

భారతదేశానికి ఫేసిస్టు ప్రమాదం పోలేదు. ఫేసిస్టురాజ్యాలు ప్రపంచ
పెత్తనంకోసం పోరాడు తున్నాయి. ఇవి నాశనంచేయబడ నంతకాలం ఆ
ప్రమాదం ఉంది. జపాన్ ఇప్పుడు వెనుకతట్టున సాలమన్‌దీవులు, నూగినీలలో
అమెరికా సంయుక్తరాష్ట్రాలు, ఆస్ట్రేలియాలతో పోరాడాలిసి వస్తుంది గూడా.
ఈ పరిస్తితుల్లో జపాను పూర్వపు రోజుల్లోవలె కళ్లు మూసుకొని భారతదేశం
మీద పడలేదు. కనుకనే జపాను కలకత్తామీద, తూర్పుబెంగాలుమీద విమాన
దాడుల ద్వారా బ్రిటిషు రక్షణలయొక్క బలాన్ని ప్రజలయొక్క మానసికస్థితివి,
(Morale) పరీక్షించి చూచింది. కలకత్తాలో కమ్యూనిస్టుపార్టీ ట్రామ్.
మోటారు, నీటిసప్లయి, పాకీవారు మొదలైన ముఖ్యకార్మికులు పంచమాంగదళం
వాళ్ళ కుతంత్రాలలో పడకుండాజేసి కలకత్తాలో సామాన్య జీవితాన్ని కాపాడారు.
కలకత్తా మరొక రంగూను కాకుండా కాపాడగలిగారు. (చాలమంది సామాన్య
ప్రజలు కలకత్తా వీడిపోయారు.) రంగూనులోవలె సామాన్యజీవితమే భగ్నమయి
పోయి ఉండినట్లయితే, జపాను సైన్యాలను భారతదేశంలో దింపేదనడానికి
సందేహంలేదు. కనుక జపానుదాడి ఈరోజున భారతదేశంమీద జరుగుతుందా
లేదా అనేది మనమీద ఆధారపడిఉంది. ఎంతవరకు మనం ప్రజలను అహారసమస్య



OFFICE OF THE ... OF BOOKS
26 APR 1943
MADRAS

పరిష్కారానికి ఐక్యపరుస్తామో అంతవరకు జపానుదాడి ప్రమాదం తగ్గుతుందన్న
మాట.

కలకత్తామీద జపానువిమానదాడి జరుగక పూర్వం:-

(1) జపానుదాడి రాదని సామ్రాజ్యవాదులు అనేవారు. (2) జపానుదాడి రాకపోవచ్చునని దేశభక్తులుఅనేవారు. (3) జపానుదాడి భారతవిప్లవానికి పరోక్ష సహాయమని పంచమాంగదళం వాళ్లు అనేవారు.

ఈ మూడు వాదనలుగూడ జపానుదాడి ప్రమాదానికే దారితీస్తాయి. కలకత్తా మీద జపానువిమానదాడి జరిగిన తరువాత:-

(1) జపానుదాడి రాదని సామ్రాజ్యవాదులు చేసే ప్రచారం బూటకమని బయటబడింది. (2) దేశభక్తులు జపానుదాడి ప్రమాదాన్ని గుర్తించుచున్నారు. (3) పంచమాంగదళంవారు జపానుబాంబులవలన ప్రజల్లో సంచలనం గలుగుతుం దనీ, అందువల్ల విప్లవం రేగుతుందనీ ప్రచారంచేస్తున్నారు. మనం ఇంతవరకు బ్రిటిషు ఫరిపాలనను త్రోసివేయలేకపోవుటవలన ఇప్పుడు జపానువారు ఈవిధంగా బాంబులద్వారా సహాయంచేస్తున్నారని చెబుతున్నారు. (4) ఈ విమానదాడులవల్ల ప్రభుత్వం ఏర్పరచిన ఎ. ఆర్. పి. రక్షణల బలహీనత, ప్రజాసామాన్యంలో గట్టి తనం లేకపోవడం, చివరకు కార్మికవర్గంలోసైతం తగినంత రాజకీయ చైతన్యం, గట్టితనంలేక కొందరు పట్టణం విడిచిపోవడం మొదలైన బలహీనతలు బయట బడినాయి.

ఇంతకుపూర్వం ఆహారసమస్య పరిష్కరించడంకోసం, ఫేసిస్టుదాడినుండి దేశాన్నికాపాడటంకోసం జాతీయప్రభుత్వాన్ని సాధించాలని ప్రచారంచేసేవారము. ఇప్పుడు ఫేసిస్టు రాజ్యకూటమిదెబ్బ కాచుకునే స్థితికిపోవడంవలన ఈ వివాదాన్ని విస్తరించి ప్రచారంచెయ్యాలి. బర్మామీదకు తిరుగు దాడిచేయడమే ఇండియాను రక్షించడానికి చక్కని మార్గం. చైనాకు వస్తువుల సరఫరాకు బర్మాను ఆక్రమించు కోవడం అవుసరం. గనుక బర్మాయొక్క స్వాతంత్ర్యాన్ని ప్రకటించి బర్మామీద తిరుగుదాడి చేయడంకోసం, ఆహార సమస్య పరిష్కరించడానికి జాతీయ ప్రభు త్వాన్ని సంపాదించాలి అని ప్రచారం చెయ్యాలి.

## జాతీయ సంక్షోభంయొక్క నాల్గవరూపం—గాంధీజీ ఉపవాసం

గాంధీజీ ఉపవాసంతో జాతీయ సంక్షోభం నాల్గవరూపం దాల్చింది. గాంధీజీ ఉత్తరాల సారాంశం:-

(1) కాంగ్రెస్‌మీద దాడిసాగించి ఈ అరాజకచర్యలకు ప్రభుత్వమే కారణ మయింది. (2) ఈ విధ్వంసకచర్యలు, అరాజకము కాంగ్రెస్ కార్యక్రమంగాదు. (3) జాతీయైక్యత సాధించి, జాతీయప్రభుత్వం సంపాదించుటకు అంగీకారం. (4) ఆహారసమస్యను పరిష్కరించడానికి ఆదుర్దా.

దీనివల్ల మనకు కలిగిన అవకాశాలు:-

(1) కాంగ్రెస్ పంచమాంగదళమనీ, యీవిధ్వంసకచర్యలను కాంగ్రెస్ ప్లాను ఇచ్చి చేయించిందనీ మనదేశంలోనూ, బ్రిటను అమెరికాలలోనూ చేసేఅబద్ధపు ప్రచారాన్ని అరికట్టడానికి అవకాశం గలిగింది. కాంగ్రెస్‌మీద ప్రచురించిన పుస్తకంలో కూడ ప్రభుత్వం కాంగ్రెస్ పంచమాంగదళమని పూర్వంవలె అనటానికి గుండె లేకపోయింది.

(2) కాంగ్రెస్ దేశభక్తులు సాగించుతున్న విధ్వంసకచర్యలు కాంగ్రెసు కార్యక్రమంగాదని వారిని ఒప్పించడానికి, పంచమాంగదళంవారిని దేశభక్తులనుండి వేరుపరచడానికి చక్కని అవకాశం గలిగింది. కాంగ్రెస్ వాదులుచేయు విధ్వంసకచర్యలు ఆపడంవలన, ప్రభుత్వోద్యోగులు చేయు నిర్బంధవిధానం గూడ కట్టిపెట్టించుటకు చక్కని అవకాశం గలిగింది. అప్పుడే కాంగ్రెస్ యువకులు, విధ్వంస కార్యక్రమం కాంగ్రెస్ కార్యక్రమమనిచెప్పి ఫార్వర్డు బ్లాకువారు మోసగించారని చెబుతున్నారు. ఆంధ్రకాంగ్రెస్ నాయకులు తమకు ఈఅరాజకచర్యలతో సంబంధం లేదనీ, ఆహారసమస్య పరిష్కరించడానికి గాంధీజీ విడుదల ప్రయత్నానికి తాము గూడ సిద్ధమని చెబుతున్నారు.

(3) దోపిడీలు స్వాతంత్ర్యానికి మార్గంగాదనీ, ఆహారసమస్యను పరిష్కరించడం గాంధీజీయొక్క ఉద్దేశ్యమనీ నచ్చజెప్పి, నిస్పృహజెంది ఇంట్లోగూర్చున్న దేశభక్తులను జాతీయైక్యతా కార్యక్రమంలోకి తీసుకురావడానికి అవకాశం గలిగింది.

(4) ముస్లిమ్‌లీగుతో రాజీపడటానికి గాంధీజీగూడ సిద్ధమేననీ, ఈ విధ్వంస కార్యక్రమం కాంగ్రెస్ అంగీకరించలేదనీ ముస్లిమ్ జనసామాన్యంలో ప్రచారంచేసి, గాంధీజీ విడుదలకొరకు వారినిగూడ సంఘటించడాని కొక చక్కని అవకాశం గలిగింది. అప్పుడే బెంగాలు శాసనసభలో ముస్లిమ్‌లీగు, హిందూ మహాసభగూడ గాంధీజీ విడుదలకోసం ఓటుచేసినవి. ఉర్దూపత్రికలలో చాల గాంధీజీ విడుదలకొరకు ఆందోళనచేసినవి. చాలమంది ముస్లిమ్ నాయకులు, స్థానిక ముస్లింలీగు సంస్థలు గాంధీజీ విడుదలనుకోరినవి. చివరకు జిన్నాగూడ



ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశం విజయవంత మవుతుందని ఆశిస్తున్నానని చెప్పాడు.

(5)గాంధీజీ ఉత్తరాలతో సామ్రాజ్యవాదులు జాతీయంగాను, అంతర్జాతీయంగాను ఇంకా వేరుపడ్డారు. వైస్రాయి కవున్సిలునుండి ఆనే, సర్కారు, మోడీలు రాజీనామా నిచ్చారు. హిందూమహాసభ నాయకులైన సావర్కారు, మూంజీలప్రోత్సాహంవల్ల శ్రీవాత్సవ గాంధీజీ విడుదలకు వ్యతిరేకంగా ఓటుచేశాడు. సిక్కు నాయకుడైన మాస్టరు తారాసింగు వత్తిడివల్ల సర్ జోగీంద్రసింగు గాంధీజీ విడుదలకు అనుకూలంగా చేసిగూడా వైస్రాయి కౌన్సిలునుండి రాజీనామా నివ్వలేదు. గాంధీజీ విడుదల అయితే కాంగ్రెసు-లీగుల మధ్య రాజీజరుగుతుందని ఈ దేశద్రోహులకు భయం. ప్రజలకు ఈ దేశద్రోహుల కుతంత్రాలు బట్టబయలుచేసి, ప్రజలనుండి వీరిని దూరంచెయ్యాలి. గాంధీజీ విడుదలకు జాతీయంగాను అంతర్జాతీయంగాను గొప్ప ఉద్యమాన్ని ఆరంభించడానికి చక్కని అవకాశంగలిగింది.

జాతీయ నాయకులు ఆగస్టు 9 న అరెస్టుచేయబడిన వెంటనే, ఈ ఉద్యమం స్వాతంత్ర్యానికి దారితీయుటకు బదులు అరాజకానికి ఫేసిస్టుదాడికి దారితీస్తుందని కమ్యూనిస్టుపార్టీచెప్పిన జోశ్యం నిజమయింది. 'జాతీయనాయకుల విడుదలకావాలి' 'దేశరక్షణ విధ్వంసకచర్యలు స్వాతంత్రానికి మార్గంగాదు' 'కాంగ్రెసు లీగు ఐక్యత కావాలి'అని అప్పుడు పార్టీఇచ్చిన ఈనినాదాలు సరియైనవని గూడగాంధీజీ ఉత్తరాల వలన తేలింది. గాంధీజీ ఉపవాసంవల్ల సంక్షోభంలో గలిగిన కొత్తమార్పేమి? ఉపవాసం జరుగుతున్నపుడు అంతర్జాతీయంగా జపానుదాడికి పరిస్థితులు అనుకూలంగాలేకపోయినా జాతీయంగా పరిస్థితులు అందుకు ఎంతో అనుకూలంగా ఉన్నవి.

(1) జాతీయోద్యమం చీలికలయి ఉంది. (2) దేశభక్తులలో అధిక సంఖ్యాకులు నిస్పృహతో మూల గూర్చున్నారు. (3) ప్రజాసామాన్యం ఆహారంకోసం గలాటాలు చేయవలసినస్థితి వచ్చింది. (4) కార్మికులు అధికధరల అలవెన్సుకోసం బ్రహ్మాండమైన సమ్మెలు చేయాలిసిన సమయంవచ్చింది. (5) జాతీయనాయకుడు గాంధీజీ ఉపవాసం చేస్తున్నాడు.

గాంధీజీ ఉపవాసం ప్రారంభించిన మొదటి రోజుల్లో ప్రజా సామాన్యాన్ని మనం వెంటనే కదపలేకపోయాం. దేశద్రోహులైన హిందూమహాసభ నాయకులు సావర్కారు మూంజీ శ్రీవాత్సవాలు, సిక్కు నాయకులైన తారాసింగు జోగీంద్రసింగులు గాంధీజీ ఉపవాసానికి వ్యతిరేకంగా వైస్రాయికి సహాయంచేశారు. పంజాబులో సిక్కు ప్రజాసామాన్యాన్ని, మధ్యరాష్ట్రాలు మహారాష్ట్రమొదలైన రాష్ట్రాలలో

హిందూ ప్రజాసామాన్యం ఈదేశద్రోహుల పలుకుబడిక్రింద ఉండబట్టే ఈవిధంగా
చేయగలిగారు. వైశ్రాయి గాంధీజీ ఉపవాసానికి ప్రజల అనుకూలతలేదని భ్రమ
పడ్డాడు. అందువల్ల బిర్రబిగిశాడు. గాంధీజీ పరిస్థితి విషమమయ్యేటప్పటికి దేశంలో
ఆందోళన బయలుదేరింది. చాలమంది మహమ్మదీయ నాయకులు, పత్రికలు, స్థానిక
సంస్థలుగూడ గాంధీజీని విడుదలచేయమని కోరినవి. కాని ప్రభుత్వాన్ని లొంగ
దీసేటంత ఆందోళన జరగలేదు. ఉపవాసం పూర్తయింది. గాంధీజీ చనిపోలేదు
గదాఅని మనం సంతోషపడవచ్చును. కాని సామ్రాజ్యవాదులే తాత్కాలికంగా జయం
పొందారు. గాంధీజీ ఉపవాసం అయిపోయిందిగదా అని గాంధీజీని విడుదల చేయ
మనే ఆందోళనను ఆపివేయగూడదు. ఇప్పుడిప్పుడే ఇంగ్లండు అమెరికాలలో
గాంధీజీ విడుదలకోసమై ఆందోళన ప్రారంభమయింది, మనంగూడ నిరంతరాం
దోళనచేస్తే గాంధీజీని విడుదలచేయించగలుగుతాం.

గాంధీజీని జాతీయ అంతర్జాతీయ ప్రజా ఐక్యత ద్వారా విడుదలచేయించడ
మంటే: విధ్వంసకార్యక్రమాన్ని నిర్మూలించి, ఈసంక్షోభానికి కారణమైన సామ్రాజ్య
వాదులకు వ్యతిరేకంగా విశాలమైన ప్రజా ఐక్యతను సాధించడమన్నమాట. యీ
జాతీయసంక్షోభాన్ని పరిష్కరించడానికి ఒకపెద్ద అంగవేశామన్నమాట. యీ ఐక్య
తయే అటుతర్వాత ఆహారసమస్య పరిష్కరించడానికి, కాంగ్రెసు లీగు ఒడంబడి
కకు, దేశరక్షణకోసం జపాను మీదకు దాడికొరకు ఒక బ్రహ్మాండమైన ప్రజా
ఐక్యతగా పరిణామంచెందుతుంది.

## ఈ జాతీయ సంక్షోభదశలో పార్టీ సాధించిన మహాత్కార్యాలు

(1) జాతీయతను సజీవంగా ఉంచగలిగాం. మనపార్టీ ఒక నిర్దిష్ట జాతీయ
కార్యక్రమంతో అగస్టు 9 నుండి ధైర్యంగా నిలబడి అమలు జరుపుటవలననే
నేడు అనేకమంది దేశభక్తులు దేశవినాశకరమైన మార్గాలను మాని మన పంథాను
స్వీకరించడానికి అవకాశంగలిగింది. నేడు గాంధీజీసైతం ఈ విధంగా సరియైన
పంథాన రాగలుగుతున్నాడు. ఈ దృషిలో మన పార్టీ కాంగ్రెసు సాంప్రదాయాన్ని,
జండాగౌరవాన్ని కాపాడింది.

(2) బొంబాయి, కాన్పూరు మొదలైన ముఖ్యపారిశ్రామిక కేంద్రాల్లోను,
జి. ఐ. పి, బి. బి, సి. ఐ, యస్. ఐ. ఆర్., యం, యస్. యం. మొదలైన
రైల్వే కంపెనీలలోనూ కార్మికులు తప్పుత్రోవన బోవుచున్న దేశభక్తులు, పంచ
మాంగదళం వారి వలలో పడిపోకుండా చేయగలిగాం. చాలవరకు ఉత్పత్తికి దెబ్బ



తగలకుండ చేయగలిగాం. మనపార్టీ పలుకుబడిలేని ముఖ్యమైన జమ్‌షెడ్‌పూరు
కార్మికులు ఉత్పత్తికి ఎంతో దెబ్బకొట్టారు.

(3) పంచమాంగ దళంవాళ్ళు వేసుకున్న జాతీయ బురఖాను చించివేసి,
వారి నిజస్వరూపాన్ని దేశభక్తులకు చూపగలిగాం. వారికి దేశభక్తులకు మధ్యనున్న
లంకె మాత్రం తెగగొట్టగలిగాం. కాని ఆదేశభక్తుల నందరినీ ఇంకా మనవైపుకు
ఆకర్షించలేదు. పంచమాంగదళాన్ని ప్రజాసామాన్యంనుండి వేరుచేశామని మాత్రం
చెప్పలేం. బ్రిటిషుసామ్రాజ్యవాదులు నిత్యం అవలంబించుతున్న నిర్బంధవిధానం
వలన ప్రజలు "జపానువస్తేమాత్రమేమిలే" అనే ఉదాసీనతతో ఉన్నారు. ఈస్థితి
పంచమాంగదళంవారికి విషమపరిస్థితుల్లో చక్కగా ఉపయోగపడుతుంది.

(4) కలకత్తా మరొక రంగూన్ కాకుండా చూడగలిగాం. మనపార్టీలేక
పోతే మన దేశచరిత్ర ఏవిధంగా మారి ఉండేదో? మనజాతియొక్క, దేశంయొక్క
కార్మికవర్గంయొక్క ప్రతిష్ఠను కాపాడాం. దేశద్రోహుల ముసుగులు తొలగించి
జాతీయజండా ఎగిరేటట్లుచేశాం. అందువల్ల భారతదేశం మరొక బర్మాగాని,
ఫ్రాన్సుగాని కాలేదు.

మన పార్టీ ఒంటరిగానే యీ పనిచేసింది. మనపార్టీ చరిత్రలో పూర్వ
మెన్నడూ అగస్టు 9 తరువాతవలె ప్రజలనుండి మనపార్టీ వేరయినట్లు కన్పించ
లేదు. ఇట్టి పరిస్థితులనుండి మనం యీ రోజున బలపడి బయటబడినట్లుగా పూర్వ
మెన్నడూ జరుగలేదు.

ప్రజలలో వివిధభాగాలలో మనం ఏమి సాధించాం ?

(5) ఇంతకుపూర్వం కార్మికులమీద మన పార్టీకున్న పలుకుబడిలో చాల
భాగం వారిదైనందిన కష్టాలను ఆర్థిక కష్టాలను తీర్చడానికి కృషిచేయుటవలన
ఏర్పడిన ట్రేడ్ యూనియన్ పలుకుబడిమాత్రమే! మనరాజకీయపంథా అంత
ఎక్కువగా వారిలో ప్రచారంచేసేవారంగాదు. యీ అగస్టు ఘటనలలో మన ప్రతి
కక్షులు కార్మికవర్గాన్ని మోసపుచ్చకుండ చూడటానికి మనపార్టీ రాజకీయ పంథాతో
తీవ్రప్రచారం గావించాలిసివచ్చింది. అందువల్ల పార్టీయెడల వారికున్న విశ్వాసం
పరీక్షించబడి ఇనుమడించింది.

(6) రైతులు:—మన పలుకుబడిక్రింద కిసాను సభలున్నచోట్ల రైతులను
విధ్వంసకార్యక్రమంలో పాల్గొకుండా చేయగలిగాం. పంజాబులో జనవరి 1943 లో
సైతం నెలకు సైన్యంలోచేరేవారి సంఖ్య 50,000 నుండి 70,000 వరకూ
పెరిగింది.

కిసాను ఉద్యమంలో ఉన్న ముఠాలు మనది తప్ప మిగతావన్నీ రాజకీయంగా దెబ్బతిన్నవి. స్వామీజీ "నిర్బంధవిధానంవల్ల ప్రజలకు తెలిసివస్తుందిలే" అనే దృక్పధంతో రాయిస్టుపంథా వైపుకు ఊగిసలాడాడు. కాంగ్రెసు సోషలిస్టు, రంగాముఠాలు పంచమాంగదళం వైపుకు బోయినాయి.

(7) మహమ్మదీయులు:—ఇంతవరకూ మహమ్మదీయ ప్రజాసామాన్యానికి జాతీయోద్యమంతో సంబంధంలేదని చెప్పవచ్చు. ఇప్పుడు మనపార్టీ జాతీయ ప్రభుత్వంకోసం జాతీయైక్యత అవుసరం అనేభావం కొంతవరకు కలుగజేశాం. ముస్లిమ్‌లీగులోని మధ్యరకం నాయకులు, సాధారణయువకులు ఆహారసమస్య, ఏ. ఆర్. పి. విషయాలలో కలిసి పనిచేస్తున్నారు. 1937–39 రోజుల్లో కాంగ్రెస్‌లో కాంగ్రెస్ మధ్యనాయకులను యువకులను, ఏ విధంగా అయితే ఆకర్షించామో, నేడు ముస్లిమ్ లీగులోని మధ్యతరగతి నాయకులను యువకులను ఆవిధంగా ఆకర్షించుతున్నామని కామ్రేడ్ జోషీ అన్నాడు. ఆంధ్రరాష్ట్రంలో ముస్లిములీగు విషయంలో తగినంత శ్రద్ధతీసుకోలేదు.

(8) స్త్రీలు:—బెంగాలు మలబారు ఆంధ్రరాష్ట్రాల్లో, "ఫేసిస్టుపరిపాలనలో స్త్రీలు అందరికన్న ఎక్కువ కష్టపడాలిసి వస్తుందిగనుక స్వీయరక్షణ నేర్చుకోవాలి" అనే నినాదం చాలమంది స్త్రీలను నిద్రనుండి మేల్కొలిపింది. కామ్రేడ్ సుందరయ్య వ్యాసం ఎటువంటి సత్ఫలితాలను కలుగజేసింది ప్రత్యేకంగా వ్రాయనవుసరంలేదు. ఆహారసమస్యమీద భారతదేశమంతటా స్త్రీలు వీధుల్లోకి తీసుకురాబడ్డారు. గాంధీజీ 1930–32 సత్యాగ్రహోద్యమంలో గూడ ఇంతమందిస్త్రీలు ముందుకు రాలేదు. బెంగాలులోఉన్న 2000 పార్టీసభ్యులలో 91 మంది స్త్రీలు. ఇంతవరకు ఏరాజకీయ పార్టీలోనూ 100 కి 5 మంది స్త్రీలులేరు. ఇప్పుడు ప్రతిజిల్లా కమిటీ క్రింద ప్రత్యేక మహిళారంగం ఏర్పరచడానికి పరిస్థితులు పక్వమయినాయి.

(9) విద్యార్థులు:—అగస్టు ఘటనల ప్రారంభంలో మనకు విద్యార్థిసామాన్యంలో ఉండే పలుకుబడి పోయింది. విద్యార్థుల్లో పనిచేసేవారు మాత్రం మనతో పాటుఉన్నారు. ఇప్పుడు పంచమాంగదళానికి దేశభక్తులైన విద్యార్థి వర్కర్లకు మధ్యనున్న లంకె త్రెంపివేశాం. కాని వారినందరినీ మనపార్టీ పాలసీవైపుకు పూర్తిగా ఆకర్షించలేకపోయాం. మన పార్టీలోకి కొద్దికొద్ది మందిగా మాత్రమే వస్తున్నారు. బొంబాయిలో షుమారు 30 మంది నెహ్రూవాదులైన విద్యార్థివర్కర్లు మనతో కలిసి పనిచేస్తున్నారు. బొంబాయి, బెంగాలు, ఆంధ్ర మలబారులలో విద్యార్థులలో చాలమంది మీద తిరిగి పార్టీయొక్క పలుకుబడిని సంపాదించాం. అగస్టు



పూర్వంవలె మనపార్టీసభ్యులు విద్యార్థులైనందున కష్టాలతీర్చుటవల్ల వచ్చినపలుకుబడి లాంటిదిగాదు. ఇది రాజకీయ పలుకుబడి.

ఆంధ్రలో పశ్చిమగోదావరిలో యీకాలంలోనే విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించాం. కాకినాడ, విజయనగరంలో ఏర్పడిన జాతీయ విద్యార్థిసంఘాలు మనతో కలిసి పనిచేస్తున్నాయి. గుంటూరుజిల్లాలో మాత్రం ఇంకాకొంతమంది విద్యార్థి వర్కర్లు పోరాటవాదుల పలుకుబడిలో ఉన్నారు.

అగస్టు ఘటనలలో మొట్టమొదటి ఉద్రేకం అణగిపో దేశభక్తులు నిస్పృహజెందుతున్న సమయంలో, ఈ దేశభక్తులను పలుకుబడిక్రిందకు తెచ్చుకోడానికి మనపార్టీ,పంచమాంగదళం పోటీగా పరుగులెత్తాయి. మొదట పంచమాంగదళం చాలమందిని ఆకర్షించింది. కాని మనపార్టీ క్రమంగా వారికి-పంచమాంగదళానికి మధ్య లంకెను తెగగొట్టింది. అయినప్పటికీ పంచమాంగదళం ఈ అగస్టు ఘటనల వల్ల ఎంతో బలపడింది.

## (9) పార్టీ పత్రికలు

| పీపుల్సువార్ | సంక్షోభానికిపూర్వం | లెనిన్ దేకు |
|---|---|---|
| ఇంగ్లీషు | 9000 | 16000 |
| హిందీ | 2200 | 6000 |
| ఉర్దూ | 2000 | 4500 |
| మరాఠీ | 2200 | 4500 |
| గుజరాతీ | .... | 2000 |
| | 15400 | 33000 |

మొత్తంమీద 100 కి 122½ ఎక్కువఅయింది. ఇంతకుపూర్వం ఏ జాతీయ పత్రిక ఇన్నిభాషల్లో ప్రకటించబడలేదు. గాంధీజీయొక్క "యంగ్ఇండియా" "హరిజను" పత్రికలుగూడ ఇన్నిభాషల్లో ప్రకటింపబడలేదు. ఇంతవరకు ఏ జాతీయపత్రిక సంఖ్యలో ఇంతత్వరగా అభివృద్ధిచెందలేదు. తగినంత తెల్లకాగితం దొరకనప్పటికీ, ప్రతికక్షులు అబద్ధపుప్రచారం చేస్తున్నప్పటికీ ఇంతఅభివృద్ధి చెందింది. 'ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ' తరువాత పీపుల్సువార్ ఎక్కువసంఖ్య అమ్ముడు పోతూవుంది.

## రాష్ట్రపత్రికలు

| భాష | సంక్షోభంపూర్వం | లెనిన్ డే |
|---|---|---|
| బెంగాలీ | 9000 | 12000 |
| ఒరియా | 500 | 1500 |
| తమిళ్ | 1700 | 5000 |
| తెలుగు | 2500 | 10000 |
| మళయాళం | 2000 | 5000 |
| పంజాబీ | 630 | 850 |
| | 16330 | 34350 |

## అన్ని పత్రికలు

| | సంక్షోభంపూర్వం | లెనిన్ డే |
|---|---|---|
| కేంద్రపత్రికలు | 15400 | 33000 |
| రాష్ట్రపత్రికలు | 16330 | 34350 |
| | 31730 | 67350 |

మొత్తంమీద 100 కి 116½ పెంపుదల. జాతీయైక్యతా వారంవరకే మన పార్టీ పత్రికల అమ్మకంసంఖ్య ఎక్కువచేయటానికి ప్రయత్నించింది. అటుతర్వాత తెల్లకాగితం కరువుచేత ఆ ప్రయత్నం మానివేసింది. తగినంత కాగితంఉంటే కేంద్రపత్రికలు 50,000, రాష్ట్రపత్రికలు 50,000 వరకూ తేలికగా పెంచగలం.

ఈ పైన వ్రాయబడిన సంఖ్యల అర్థమేమి ? 11 భాషల్లో 67000 ప్రతుల ద్వారా మన పార్టీపాలసీ ఒక్కటిమాత్రమే ప్రజాసామాన్యంలో ప్రచారం చేయబడుతుంది. మరే ఇతర పార్టీపాలసీ ఇంతమంది దేశభక్తులకు అందజేయ బడుటలేదు. మనపత్రికలంతగా మరే ఇతర పత్రికాసమూహం గూడ జాతీయ ప్రజాభిప్రాయం మీద ప్రభావం ప్రసరింపజేయలేదు.

## (10) పార్టీ పుస్తకాల ప్రచురణ

పీపుల్సు పబ్లిషింగుహౌసు గత 6 నెలలలోను,

| | |
|---|---|
| ప్రచురించిన పుస్తకాలు | 26 |
| ప్రతుల సంఖ్య | 42500 |
| వాటి ఖరీదు | రు 18875 లు |



ఇందులో రెండునెలలలో అమ్మిన పుస్తకాల ఖరీదు రు 17531-14-0 దాదాపు అన్నిపుస్తకాలు అమ్మబడినవి. ఏ పుస్తక ప్రచురణ కంపెనీగూడ యింత త్వరగా పుస్తకాలను ప్రచురించడం, అమ్మడం చేయలేదు. అందువల్ల కొద్ది పెట్టుబడితోనే చాల ఎక్కువపుస్తకాలు ప్రచురించబడుతున్నాయి. ఇప్పుడు పుస్తకం ప్రచురింపబోతున్నామని ప్రకటించుట తడవుగా పుస్తకాలు ముందే బుక్కుచేయ బడుతున్నాయి. ఇంక ఎంతమందికో సప్లయిచేయలేకపోతున్నాం. దేశీయ భాషల్లో ప్రకటించబడే ఖరీదైన పుస్తకాలు అమ్మడానికి మాత్రం 6 నెలలు పడుతుంది. మొట్టమొదట ప్రతిపుస్తకం 1000 ప్రతులతో ప్రారంభించాం. ఇప్పుడు 3000 అచ్చు వేస్తున్నాము.

మన గ్రంథమాల ఒక్కటే మంచి పుస్తకాలను ప్రచురించింది. దేశమంతటా విరివిగా ఈ పుస్తకాలు చదువబడుతున్నాయి. కారణం ఈయుద్ధంలో సోవియటు యూనియను నిర్వహించిన అమోఘమైన పాత్ర; ప్రజలు నానాటికి మనపార్టీ పాలసీయే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చే మార్గమని గ్రహించడం.

## (11) పార్టీ సభ్యత్వం

అక్టోబరు ప్లీనం సమయంలో పార్టీ సభ్యత్వం 4414 లెనిన్ డేకు 9084. గత 15 సంవత్సరాల పార్టీ జీవితంలో సంపాదించిన సభ్యులకన్న ఈ సంక్షోభంలో ఎక్కువమంది పార్టీసభ్యులను సంపాదించాం. అయినప్పటికీ ఉత్సాహపరులైన యువకులు పార్టీలో చేర్చుకోబడాలిసినవారు ఇంకా ఎంతోమంది ఉన్నారు.

పార్టీసభ్యులయొక్క సంఖ్య పెరుగుటేగాక, వారి స్థాయి (quality) గూడ అభివృద్ధిఅయింది. పార్టీలోపల జీవితం ఇంతచక్కగా పూర్వం ఎప్పుడూలేదు.

(1) పార్టీ పూర్వమెప్పటికన్న ఇప్పుడు రాజకీయంగా ఐక్యమయింది. పార్టీ పంథాలో నమ్మకం మానసికంగా మాత్రమే కలిగిందిగాదు. ఈసంక్షోభంలో పార్టీ పంథాను ఆచరణలోపెట్టి విజయవంత మగుటవలన ఏర్పడిన నమ్మకమే.

(2) పార్టీసభ్యులు దాదాపు అందరూ చురుకుగా పనిచేస్తున్నారు. పార్టీ యూనిట్లు పూర్వంకన్న పార్టీపద్ధతి ననుసరించి పనిచేస్తున్నాయి. ప్రజల మధ్య పని పూర్వంకన్న ఎన్నోరెట్లు ఎక్కువఅయింది.

(3) చాలకాలంనుండీపార్టీలో రాజకీయంగా అభివృద్ధిగాని తాతయ్యలలో (దాదాలలో) కొంత సంచలనం గలిగింది. ప్రపంచం త్వరత్వరగా మారుతున్నదనీ నిన్న మొన్నటి పార్టీసభ్యులు ఎంతో అభివృద్ధిఅయ్యారని ఇప్పుడిప్పుడే గ్రహించు

తున్నారు. కొంతమంది రాజకీయంగా అభివృద్ధి అవడానికి ప్రయత్నంచేస్తున్నారు. కాని వారిస్థానాలకు తగినంతగా అభివృద్ధిఅవడంలేదు. కొంతమంధి అసలు ప్రయత్నమే చేయడంలేదు. కాని అందరికి పార్టీయెడల భక్తి విశ్వాసాలు ఎక్కువ అయినాయి. అభివృద్ధి అవుతున్న నిన్నమొన్నటి కామ్రేడ్సునుచూచి సంతోషపడుతుంటారు.

(4) చిన్నచిన్న తగాదాలు తప్ప ముఠాలు గట్టడం (Fractionalism) పార్టీలో ఎచ్చటాలేదు. పార్టీయూనిట్లు సరిగా పనిచేయకపోవడంవల్లగాని, పైయూనిట్లు క్రిందియూనిట్లయెడల తగుశ్రద్ధవహించక పోయినప్పుడుగాని వచ్చే ఈ చిన్నచిన్న తగాదాలుసైతం, వాటికారణాలు కనుక్కోబడి తీర్చబడిన వెంటనే మాయమవుతున్నది. పార్టీసభ్యులలో ఒకరినిగూర్చి ఒకరుచాటుగా మాట్లాడుకోవడం బహుతక్కువ. అలవాటుగా ఆజబ్బుఉన్నవాళ్లు ఏమైనా మాట్లాడుతుంటే, పార్టీసభ్యులు పూర్వమువలె చెవిఒగ్గరు. వారిని నిర్లక్ష్యంగాచూస్తారు. పార్టీమీద భక్తివిశ్వాసాలు శిక్షణ మునుపటికన్న ఎంతో ఎక్కువ అయింది.

## (12) పార్టీఫండు

2 లక్షలకు అంచనావేయబడిన పార్టీఫండు 3 లక్షలకుపైగా, అనుకున్న సమయంలోపుగానే వసూలయింది. వాగ్దానాలతో మొత్తం 5 లక్షలకు మించి వసూలుచేశాం. అన్ని పార్టీయూనిట్లు కృషిచేసినయి. ఇంతవరకు ఏ పార్టీగూడ ఈవిధంగా వసూలు టైములో చేయలేదు. తిలకు స్వరాజ్యఫండు 1920 నుండి 1928 వరకూ వసూలుచేయబడింది. ఇంతవరకు ఏసంస్థలోనూ ఇంతమందిసభ్యులు ఇంత త్యాగంచేయలేదు. రాజకీయపంథామీద రైతులుకూలీలు కార్మికులలో ప్రచారంచేసి, ఇంతమంది ప్రజాసామాన్యంనుండి ఏరాజకీయ పార్టీగూడ ప్రోగుచేయలేదు. అన్ని వర్గాలప్రజలు విరాళాలిచ్చారు. ముఖ్యంగా స్త్రీలు, పార్టీకుటుంబాలు ఇచ్చారు. కాంగ్రెసులో డబ్బుఇచ్చేవారు పనిచేసేవారుగాదు. పనిజేసేవారు డబ్బిచ్చేవారుగాదు, మనపార్టీసభ్యులు డబ్బు, శరీరంగూడ త్యాగం చేస్తున్నారు.

## లోపాలు

యీ దశ అంతటిలోనూ ప్రధానమైనలోపం ప్రాప్తకాలజ్ఞత(spontaneity) ప్రస్తుత సంక్షోభంయొక్క సర్వవ్యాపక స్వభావాన్ని సరిగా అర్థంచేసుకోలేకపోవడం వలన, ఘటనలు సంభవించిన తరువాత వానిని పరిశీలించడం, నినాదాలు ఇచ్చి పనిచేయడం జరుగుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే యీ నూతన దశను (సంక్షోభం) దానియొక్క ముఖ్యనినాదాలను అర్థంచేసుకోడానికి అవసరమైన బోల్షెవిక్కు గ్రాహ్యశక్తిలేదు. బోల్షెవిక్కులు ఏఘటననైనా పూర్తిస్వరూపంతో నెత్తిపై బడేంతవరకూ వేచికూర్చోరు. ఏఘటనయొక్క చిహ్నాలైనా కనపడినప్పుడు దాని భవిష్యస్వరూపాన్ని మార్క్సిజం అనే దీపంతో తెలుసుకొని, ఆఘటన పూర్తిస్వరూపంతో రాకముందే తగిన నినాదాలను నిర్ణయించుకొని పని ప్రారంభించుతాడు. ఆఘటన అకస్మాత్తుగా మీదబడి నప్పుడు ఏమిచెయ్యాలో తెలియక గంతులువేయడం బోల్షివిక్ లక్షణంగాదు. ఈవిధమైన రాజకీయ అపరిపక్వతయే ఆచరణలో చేతగానితనానికి దారితీస్తుంది. ఈవిధమైన బోల్షివిక్కు చైతన్యం ఉన్నప్పుడే నిర్మాణసంబంధమైన ప్రాప్తకాలజ్ఞతకు బదులు దీర్ఘదర్శిత్వంతో ప్లానువేసికుని నిర్మాణయుక్తమైన పని చేయగలుగుతాం.

ఇంక రాజకీయంగాఉన్న ఈ ప్రాతకాలజ్ఞత ఆచరణలో ఎలా ప్రతిబింబించిందో తెలుసుకుందాం.

• (1) జాతీయసంక్షోభంయొక్క మొదటిరూపంలో ప్రభుత్వ నిర్బంధ విధానానికి వ్యతిరేకంగా ప్రచారం సాగించాం. కాని పార్టీఇచ్చిన "విధ్వంసచర్యలను ఆపాలి. గాంధీజీ ఇతర కాంగ్రెసునాయకులను విడుదలచెయ్యాలి" మొదలైన నినాదాలను పార్టీసభ్యులు సరిగా ప్రచారంచేయలేదు.

(2) సంక్షోభంయొక్క రెండవరూపంలో ప్లీనం సమావేశం తరువాత ప్రజాసంస్థల కార్యక్రమాన్ని వదలివేసి, జాతీయైక్యతా ప్రచారాన్ని చేశాం. ప్రజల దైనందిన కోర్కెలను జాతీయైక్యతా నినాదాలతో ముడిపెట్టి, ఆకోర్కెలను తీర్చుట ద్వారా జాతీయైక్యతను క్రిందనుంచి నిర్మించుతూ ప్రజాసంస్థల్లో సభ్యులను జేర్పించలేదు.

(3) జాతీయైక్యతా ప్రచారం పూర్తిఅయిపోయిన తరువాత, జాతీయైక్యతా నినాదాలను చిలుకపలుకులవలె పలుకుతూ ప్రజాసంస్థల్లో సభ్యులను చేర్పించాం.

ఆంధ్రలోగూడ అక్టోబరులో లెనిన్‌డేకు తీసుకున్న కోటాలను ఈవిధంగానే పూర్తిచేశాం.

(4) డిసెంబరు 1942 లో ఆహారసంక్షోభం రావడంతో జాతీయైక్యతా ప్రచారం, చివరకు ప్రజాసంస్థలనుగూడ మూలబెట్టి, ఆహారసమస్యను తీసుకు పని చేశాం. ఆహారసమస్య పరిష్కరించడంద్వారానే ఎలా మనం జాతీయైక్యత సాధించగలుగుతామో సరిగా గ్రహించలేదు. ఈఆహారసమస్యను పరిష్కరించడానికి వివిధ ప్రజాసంస్థలద్వారా ఎలా పనిచెయ్యాలోగూడ గ్రహించలేదు.

ఇలాగే అధికధరల అలవెన్సుకు, జాతీయైక్యతకు దేశరక్షణకుగల సంబంధాన్ని గ్రహించకుండా అధికధరల ఉద్యమం ప్రత్యేకంగా సాగించాం.

(5) పార్టీ సభ్యులను చేర్చుకోవడం మిగతా అన్నిపనులకన్నా చాల వెనుకబడింది. ఇంతవరకూ పార్టీచుట్టుఉన్న 'మిలిటెంట్సును', ఈజాతీయైక్యత ప్రచారం ఆహారసమస్య విషయంలో పైకివచ్చిన మిలిటెంట్సును పార్టీలోకి తీసుకొని వారికి శిక్షణ ఇవ్వలేదు. ఈవిధంగా మనం కమ్యూనిస్టు పార్టీని ప్రజా పార్టీగా నిర్మించాలి అనే ముఖ్యపార్టీ నినాదాన్ని అమలు జరుపలేదు.

మనం అన్నిపనులు కలిపి చేయడానికి బదులుగా మిగతా పనులకు దెబ్బ తగిలినప్పటికీ ఒక పనినే చేస్తూఉంటాం. ప్రచారం, ప్రజాసంస్థలపని, పార్టీ నిర్మాణం ఒకదానితో మరొకదానికి సంబంధంలేకుండా చేస్తూఉంటాం. బూర్జువా ప్రాప్తకాలజ్ఞత (spontaneity) పొరపాటు ఆచరణలో ఈ పద్ధతికి దారితీస్తుంది.

మనం చేస్తున్న పనినుండి పైకివచ్చిన మిలిటెంట్సును పార్టీలో చేర్చుకొనుట అనుభవంనుండి పార్టీ ఆర్గనైజేషనులో ఉన్న లోట్లను సవరించుకొంటూ, పార్టీ యంత్రాన్ని బలపరచడం మన ముఖ్యకర్తవ్యం. ఈ పని చెయ్యకపోతే ఘటనల నెదుర్కొనడానికి పార్టీ తగినంతబలంలేక, వాని నెదుర్కొని పార్టీవానిని మార్చుటకు బదులు అవే పార్టీమీద పనిచేస్తాయి.

ప్రస్తుత జాతీయసంక్షోభాన్ని పరిష్కరించేటంతటి ప్రజా పునాదిగల జాతీయైక్యఉద్యమాన్ని నిర్మించలేకపోవడానికి కారణం అట్టి బ్రహ్మాండమైన ప్రజాఉద్యమాన్ని నడుపుటకు శక్తిగలిగిన ప్రజాపార్టీగా కమ్యూనిస్టు పార్టీని నిర్మించకపోవడమే! అట్టి ప్రధాన బాధ్యతను నిర్వహించక పోవడం వలననే మనం ప్రాప్తకాలజ్ఞత అనే పొరపాటును సవరించుకొని నిర్మాణసహితంగా పనిచేయుట ప్రారంభించలేకపోయాం; గుడ్డి తనంగా పరిస్థితుల తోకపుచ్చుకుపోవడం మాని, చైతన్య సహితమైన మార్గంలో పనిచేయలేకపోయాం.



దీని సారాంశం ఇది. పార్టీసభ్యత్వ సంఖ్యను ఇంకా ఎక్కువచేయలేదు. ఇందుకు ప్రధానకారణం పార్టీయొక్క అఖిలభారత కేంద్రం (పోలిట్‌బ్యూరో) ఈ పనియెడల శ్రద్ధవహించకపోవడమే!

## అఖిలభారతపార్టీ కేంద్రం

ప్రాప్తకాలజ్ఞత అనే పొరబాటు ఈపార్టీకేంద్రంలో ఏరూపంలో ఉందో చూదాం. పార్టీకేంద్రం పీపుల్సువారు పత్రికలను ప్రచురించడం, కేంద్రపార్టీస్కూళ్లు నడపడం, రాష్ట్రకమిటీలకు అత్యవసరమైన విషయాలలో సలహాలు చెప్పడం తప్ప మరేమీ చేయలేదు.

కేంద్రస్కూళ్ళలో మొత్తం 277 మందికి తర్ఫీదు ఇయ్యబడింది. అందులో 22 మంది స్త్రీలు. ఈ స్కూళ్ళలో తర్ఫీదు పొందినవారు కొంతమంది రాష్ట్రకమిటీసభ్యులు; కొందరు జిల్లాకమిటీ సభ్యులు; వారిలో కొందరు పార్టీఆర్గనైజర్లు; మరికొందరు ప్రజారంగాల్లో పనిచేసేవారు. అందువలన వారికి పార్టీపాలసీని, ఆర్గనైజేషనును గూర్చిన జనరలు తర్ఫీదు మాత్రమే ఇయ్యబడింది. వారియొక్క జనరలు రాజకీయస్థాయి హెచ్చయిందేగాని, వారు వారివారి ప్రాంతాలకు పార్టీలో వారి స్థానాలకు తగినటువంటి పార్టీఆర్గనైజర్లుగాను, ప్రజారంగాల బాధ్యులుగాను తర్ఫీదు చేయబడలేదు. ఈ విధంగా చెయ్యాలంటే రాష్ట్రపార్టీ ఆర్గనైజర్లు, జిల్లాపార్టీ ఆర్గనైజర్లు, కార్మిక, రైతు కూలీ, విద్యార్థి మొదలైన వివిధరంగాల్లో పనిజేసేవారికి వేరువేరుగా తర్ఫీదు ఇయ్యాలి. పార్టీపాలసీని వారివారి స్థాయికి, రంగాలకు అన్వయించి చెప్పాలి. ఆర్గనైజేషనలు విషయాలను గూడ అలాగే వారివారి స్థాయికి, రంగాలకు సంబంధించిఉండాలి. అలాగే రాష్ట్ర,జిల్లా స్కూళ్ళలో వివిధరంగాలకు పార్టీఆర్గనైజర్లల్లో వివిధతరగతులకు వేరువేరుగా స్కూళ్లుపెట్టాలి.

పైగా ఈ విధంగా వేరువేరు రంగాలకు, పార్టీఆర్గనైజర్ల తరగతులకు వేరువేరు స్కూళ్ళుపెట్టినా, వారి పనిలోవచ్చే సమస్యలను అనుమానాలనూ పార్టీకమిటీలు దైనందినం పరిష్కరించుతూ నడుపుతూఉండాలి. అప్పుడేవారు అనుభవశాలురైన చక్కని ఆర్గనైజర్లుగా తయారవుతారు. అందుకు పార్టీలెటర్లు రెగ్యులరుగా తేబడాలి. ఈ పనిని పార్టీకేంద్రం చేయలేకపోవుటచేతనే రాష్ట్రకమిటీలను, జిల్లాకమిటీలను దైనందిన సమస్యలలో నడపలేకపోయింది.

## ఇప్పుడు రాష్ట్రకమిటీలు

వార్తల ఉత్తరాలను (News letters) మాత్రమే పంపుతున్నవి. వీనిలో బూర్జువాపత్రికలకు ఏజెంట్లుపంపే వార్తలవలెనే ఉంటాయిగాని, ఆ వార్తలను మార్క్సిస్టు దృష్టితో పరిశీలించడం ఉండదు. ఈ వార్తలైనా పార్టీ ప్రజల్లోచేసిన పనినిగూర్చి మాత్రమే ఉంటాయి. గాని ఇతరపార్టీలు ఏమిచేస్తున్నాయి, మన పార్టీకి సంబంధంలేని పెద్దపెద్ద ఘటనలను తెలుపుతూ, ఆయా రాష్ట్రంలోని ప్రజల మొత్తం రాజకీయ జీవితాన్ని తెలిపే రాజకీయ వార్తలు ఉత్తరాలు (Political news letters) గా ఉండవు. పార్టీయొక్కబలం, పార్టీచేసిన పొరబాట్లు, వాటిని ఎలాసర్దుకున్నది మొదలైన వివరాలు తెలిపే పార్టీనిర్మాణ రిపోర్టు (Organisational Report) ఏరాష్ట్రం రెగ్యులరుగా పంపడం లేదు. రాజకీయవార్తల ఉత్తరం పార్టీ నిర్మాణ రిపోర్టులు రెగ్యులరుగా రాష్ట్రాలు పంపకపోతే, ఆయారాష్ట్రాల పరిస్థితులను పార్టీ యూనిటుయొక్క బలాన్నిపట్టి, రాష్ట్రాలకు కార్యక్రమమివ్వడం సాధ్యంగాదు. అంతేగాక వివిధరాష్ట్రాల పరిస్థితు లను రాష్ట్రపార్టీ యూనిట్లబలాన్నిబట్టి అఖిలభారత కార్యక్రమం వేసుకోవడానికి గాని వివాదాలు ఇయ్యడానికిగాని అసంభవమవుతుంది. రాష్ట్రకమిటీలు చక్కని రాజకీయవార్తల ఉత్తరాలు పంపకపోవుటచే పార్టీఆర్గనైజరుగాను, విజ్ఞాన మిచ్చేది (educator) గాను పీపుల్సువారు తన పాత్రను నిర్వహించలేకపోతోంది. పార్టీపనిని తెలిపేపార్టీ గజెట్టుగా మాత్రమేఉండి సామాన్యులకు విసుగుపుట్టించేదిగా తయారవుతూఉంది. రాష్ట్రకమిటీలు పంపకపోతే వీనిని తెప్పించుకొనే బాధ్యత అఖిలభారతపార్టీ కేంద్రంమీదఉంది. పార్టీకేంద్రం తనదైనందిన పనులలో మునిగిపోయి ఈపని చేయలేకపోయింది.

## రాజకీయ చిన్నపుస్తకాలు (**Phamphlets**)

పార్టీసభ్యులకు మార్క్సిస్టు సిద్ధాంతాలను గూర్చిన పరిజ్ఞానము, ఇతర రాజకీయ పరిజ్ఞానమును అధ్యయన తరగతులద్వారా ఇయ్యడం ఇంతవరకూ ఆచారంగాఉంది. పార్టీ ఏకొద్దిమంది సభ్యులతోనో కూడినప్పుడు అదిసాధ్యమయ్యేది. పార్టీ సభ్యత్వం ఇంత ఎక్కువగాఉన్న ఈరోజుల్లో అది సాధ్యంగాదు. తేలికగాఅర్థమయ్యే భాషలో రాజకీయ పత్రాలు ప్రచురించి పార్టీసభ్యులకు మిలిటెంట్సుకు నేరుగా అందజేయుట ద్వారానే వారికి రాజకీయ పరిజ్ఞానం కలుగ జేయగలమనే సంగతి గ్రహించాలి.



పైగా మార్క్సులెనిన్ స్టాలిన్‌లచే రచించబడిన మూల గ్రంథాలు వారివారి పరిస్థితులలో, కాలాలలో వ్రాయబడినవి. పార్టీసభ్యులు వానిని టీచర్లసహాయం లేకుండా అర్థంచేసుకొని, మనదేశ పరిస్థితులకు ఈ కాలానికి తమంతట తామే అన్వయించుకోలేరు. వాటిని జీవంలేని మంత్రాలుగా మాత్రమే వల్లించ గలుగుతారు. కనుక మార్క్సిజాన్ని మనదేశ పరిస్థితులకు అన్వయించినప్పుడు వివిధపెట్టీబూర్జువాపార్టీలు మార్క్సిజాన్ని తమ పెట్టీబూర్జువా చెత్తతో సంకరంచేసి వ్రాస్తున్న వ్రాతలకు సమాధానంగా రాజకీయ సిద్ధాంతాలను నిర్ణయించే కరపత్రాలు వ్రాయాలి. అప్పుడే పార్టీ సభ్యులు మార్క్సిజాన్ని సజీవంగా అర్థంచేసుకోవడం జరుగుతుంది. మార్క్సు ప్రభృతుల మూలగ్రంథాలు (classics) పీపుల్సువారుకు మధ్య లంకెగా పై వివరించబడిన రాజకీయ కరపత్రాలు ఉండాలి. లేకపోతే పార్టీసభ్యుడు ఒక వైపున వాస్తవికతతో సంబంధంలేని (abstract) సిద్ధాంతాలువాగే వాడిగాను, మరొక వైపున ప్లాటుఫారం డబ్బాగాను (demogogues) తయారవుతాడు.

ఇప్పుడు కాంగ్రెసు సోషలిస్టులు, ట్రాట్స్కీవాదులు తాముచేయుచున్న విధ్వంసకార్యక్రమం విప్లవకార్యక్రమమనీ, మార్క్సులెనిన్ సిద్ధాంతాలకు స్టాలిన్ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌లు తిలోదకాలు ఇచ్చారనీ, తామే ఆ పంథాను అనుసరించుతున్నామనీ ఎన్నో చెత్త పుస్తకాలు ప్రచురించారు. వీరిని సిద్ధాంతదృష్టిలో బట్టబయలు చేస్తూ కరపత్రాలు పార్టీకేంద్రం వ్రాసిఉండాలసింది. పాకిస్థాను పత్రం గూడ వ్రాసి ఉండినట్లయితే మహమ్మదీయప్రజలను హిందూప్రజలను వివిధజాతుల స్వయం నిర్ణయ సూత్రంమీద పార్టీసభ్యులు ఒప్పించడానికి తగినశక్తిని గలిగిఉండే వారు. ఈ పత్రాలవల్ల పోరాటవాదులైన యువకులను ఏప్పుడో ఒప్పించి, మన పంథాలోకి త్రిప్పి, విధ్వంసకార్యాలు తప్పని ఏనాడో ఒప్పించగలిగి ఉండేవారు. ఈ పత్రాలు లేకపోవుటవలననే మనపార్టీలోకి పోరాటవాదులైన యువకులు కొద్దికొద్దిగా వస్తున్నారు. పీపుల్సువారు పోరాటవాదులముందు పార్టీసభ్యులు ఓడిపోకుండా నిలబడటానికి తగిన విషయాలను ఇవ్వగలదుగాని, వారిని పార్టీపాలసీ సిద్ధాంతదృష్టిలో ఎలా గొప్పదో రుజువు చేస్తూ పోరాటవాదులనుపార్టీలోకితీసుకురావడానికి ఉపయోగపడదు. బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శియైన కామ్రేడ్ హారీ పాలిట్ అజ్ఞాపత్రాలు చదివి పార్టీలో చేరాడట.

రాజకీయ పత్రాలు ప్రచురించలేకపోవడం, పార్టీలెటర్లు రెగ్యులరుగా పంపకపోవడం, పార్టీస్కూళ్లు వివిధరంగాలకు పార్టీయొక్క వివిధకమిటీలకు అవసరమైన

ర్లను తయారు చేసేవిగా నడపకపోవడంవలన, పార్టీకేంద్రం కమ్యూనిస్టుపార్టీని
ప్రజాపార్టీగా నిర్మించలేకపోయింది.

రాష్ట్రికమిటీలను నడుపుతూ వాటినుండి రాజకీయ వార్తల ఉత్తరాలు, పార్టీ
ఆర్గనైజేషనలు రిపోర్టులు తెప్పించుకొంటూ వానితో పార్టీ సంబంధాన్ని పెట్టుకో
లేకపోయింది.

ఇందుకుకారణం పార్టీకేంద్రంలో చేయవలసిన పని చాల ఎక్కువఉంది.
ఉన్నవారు తక్కువ. ఈ లోటు ఇకముందు పూర్తిచేయబడుతుంది.

## రాష్ట్రికమిటీలు

పార్టీ కేంద్రకమిటీయే ఈ విధంగా ప్రాప్తకాలజ్ఞతకు లొంగిపోతే, రాష్ట్రి
జిల్లాకమిటీలు సెల్లులవిషయం వేరే చెప్పాలా?

పైజెప్పిన రాష్ట్రికమిటీలు నిజమైన రాజకీయవార్తాపత్రికలు పార్టీఆర్గనైజే
షనలు రిపోర్టులు పంపడంలేదు. అంతేగాక అవి నెలసరిగా రాష్ట్రికమిటీచేసిన
పనినిగూర్చి (రాజకీయంగా పార్టీచేసినపని, పార్టీనిర్మాణంలో లోటుపాట్లు) సరియైన
పునర్విమర్శన (checkup) లేదు. అందువల్ల రాష్ట్రికమిటీలు పార్టీసభ్యు
లను నడుపుటకు బదులు పరిస్థితులపాలుచేస్తున్నాయి. పార్టీనిర్మాణాన్ని గూర్చిన
పునర్విమర్శనలేక పోవడంవలన, క్రింది కమిటీలలో అభివృద్ధి అవుతున్న వార్తలను
ఏరి వారికి శిక్షణ ఇచ్చి ప్రమోషను ఇచ్చుటలేదు. వారి స్థానాలకు తగని ఆర్గనైజ
ర్లను వాటినుండి తొలగించుటలేదు; ఈవిధంగా రాష్ట్రికమిటీపార్టీ ప్రజాపార్టీగా
కుండా తమవంతుపని చేస్తున్నాయి! రాజకీయ పునర్విమర్శన లేకపోవుటవలన
పార్టీసభ్యుల నెదుర్కొంటున్న ప్రజాసమస్యలలో చక్కని సలహాలు ఇచ్చి నడప
లేకపోతున్నాయి. జిల్లాకమిటీలలో తమంతటతాము అభివృద్ధిఅయినవారినిమాత్రమే
రాష్ట్రికమిటీలు తీసుకొని రాష్ట్రి ఆర్గనైజర్లుగా నియమించుతున్నవి.

రాష్ట్రికమిటీలు పెట్టిన స్కూళ్ళు అఖిలభారతస్కూళ్ళకు నకళ్ళుమాత్రమే.
ఆయా పరిస్థితులకు ఆయారంగాలకు తగినట్లుగా వ్రాసిన సిలబసులతో నడుపుటలేదు.

## జిల్లా కమిటీలు

ఈ సంక్షోభంలో భారతదేశమంతటా జిల్లాకమిటీలు మిగతా కమిటీలకన్న
ఎంతో అభివృద్ధిచెందాయి. కారణం పార్టీపాలసీని ఇట్టి క్లిష్టపరిస్థితులలో పార్టీ
సభ్యులద్వారా ప్రచారం చేయించాయి. పంచమాంగదళంవారిని కార్యరంగంలో
ఎదుర్కొని జయించినాయి. పార్టీసభ్యులను చురుకుగా పనిచేసేటట్లు చేయడమే



గాక, ఎంతోమంది మిలిటెంట్సును పార్టీకి సంపాదించినవి. అందువలన వీనిలో
అనుభవముద్వారా ఏర్పడిన పార్టీపాలసీమీదనమ్మకం, పనులునెరవేర్చినందున ఏర్ప
డిన ఆత్మవిశ్వాసం ఏర్పడినవి. జిల్లానుండి తీసుకోబడిన కొత్త ఆర్గనైజర్లు రాష్ట్రి
ఆర్గనైజర్లుగా తమపనులను చక్కగా నెరవేర్చారు.

సెల్లులు:— సెల్లు పార్టీనిర్మాణానికి పునాది. ఈ సెల్లులే ఆయాస్థానిక ప్రజ
లకు ప్రత్యక్షనాయకత్వం వహించాలిసిన సంస్థలు. ఇవి సరిగా పనిచేసిననాడే
మన పార్టీ బోల్షెవిక్కుపార్టీగా పనిచేస్తున్నదని చెప్పవచ్చును. సెల్లులయొక్క
స్థాయినిబట్టి, పార్టీయొక్క పరిపక్వత (Maturity) నిర్ణయింపబడుతుంది.

అటువంటి ప్రాముఖ్యమైన పార్టీయూనిట్లే నేడుపార్టీలో అన్నియూనిట్లకన్న
బలహీనంగా ఉన్నవి. ఇప్పటి సెల్లులు ఆయాస్థానాలలో ప్రజలకునాయకులుగావు.
సెల్లుసభ్యులువ్యక్తులుగాపనిచేస్తారుగాని, నిర్మాణయుక్తమైన యూనిట్లవలె కలిసిపని
చేయరు. వీరు ఆ స్థానాలలోని ప్రజలకు జీతంభత్యంలేని నౌకర్లుమాత్రమే! అక్కడి
ప్రజలకు నాయకులుఏ ప్రజా సంస్తల అధ్యక్షులో కార్యదర్శులో అవుతారు.

ఇంక సెల్లులు ఆ స్థానిక పార్టీ ఆర్గనైజరుచే నడుపబడుతాయి గాని, సెల్లు
కార్య దర్శులచేత మాత్రంగాదు. సెల్లుకార్యదర్శులు స్థానికపార్టీ ఆర్గనైజరు వచ్చి
నప్పుడు పార్టీసభ్యులను ప్రోగుజేసే యజమానులు మాత్రమే! సెల్లులు సర్వసాధా
రణంగా స్థానిక పద్ధతి (regional) మీద ఆర్గనైజు చేయబడుతున్నాయి. గాని
ఫ్యాక్టరీ, కాలేజీ పద్ధతిని గాదు. పని బాగా జరగాలంటే వీలున్నంతవరకూ ఫ్యాక్టరీ
కాలేజీ పద్ధతిని (పనిని ఆధారంగా గొని ఆర్గనైజు చేయడం అవసరం.)

ఒకమాటలో చెప్పాలంటే నేటి సెల్లులువాస్తవికమైన సెల్లులుగావు. కాని
ఈ సంక్షోభంలో పార్టీసభ్యులందరూ యూనిటుసభ్యులవలెగాక వ్యక్తిగతంగా చురు
కుగా పనిచేస్తున్నారు. పార్టీసభ్యులలో పార్టీభక్తివిశ్వాసం ఎక్కువ అయినా
వారి పార్టీచైతన్యం, నిర్మాణశక్తి పార్టీని ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించ
డానికి సరిపోవు.

ఆంధ్రరాష్ట్రింలో చాలా జిల్లాలలో సెల్లులు కలుసుకొని నిర్ణయాలు తీసుకుం
టున్నాయి. కాని ఆనిర్ణయాలుస్థానిక పరిస్థితులనుబట్టిగాని, ఆపరిస్థితులను మార్చడా
నికిపార్టీ సెల్లులకున్న శక్తికి అనుగుణ్యంగా ఉండవు. అందువల్ల ఆ నిర్ణయాలు
సాధారణంగా అమలుజరుగవు. పవిత్రాశయాలుగామాత్రమే ఉంటున్నాయి. అందుచే
ఇక్కడ సెల్లుమీటింగులు జరిగినా అవి నామమాత్రమే!

సెల్లులను బలపరచడానికి తగు జాగ్రత్తతీసుకోవాలి.

# ముందు కర్తవ్యం

" ప్రజాసామాన్యాన్ని ఐక్యపరచి, జాతీయ సంక్షోభంనుండి బయటపడడానికి జాతీయ ప్రభుత్వం సాధించడానికి కమ్యూనిస్టు పార్టీని ప్రజాపార్టీగా నిర్మించాలి" అనేదే నేటికిగూడ మూల నినాదమే! " కమ్యూనిస్టుపార్టీని ప్రజాపార్టీగా నిర్మించనిదే జాతీయైక్యతను నిర్మించలేం; జాతీయైక్యతా ఉద్యమంద్వారా తప్ప ప్రజాపార్టీని నిర్మించలేము అని సెప్టెంబరులో జరిగిన కేంద్రకమిటీ ప్లీనంచెప్పింది. ఈ రెండు నినాదాలలోనూ సారాంశంలో భేదమేమీలేదు. ఆమూలనినాదాన్నే ఇప్పటి పరిస్థితుల కనుగుణ్యంగా ఫిబ్రవరీ ప్లీనం పునరుద్ఘాటించింది.

పార్టీకేంద్రం తన బాధ్యతలను నిర్వహించక పోవుటవలన ప్రాప్తకాలజ్ఞత అనే పొరబాటులోబడి కొట్టుకుపోవడం అందువల్ల జాతీయైక్యతాఉద్యమం ప్రజల దైనందిన కోర్కెలు, ఆహార సమస్య, అధికధరల అలవెన్సు మొదలైనవాటితో కలిపి సాగించక, విడివిడిగా చేయడం జరిగింది. అందువల్లనే ఈజాతీయైక్యతా ప్రచారం అభివృద్ధిఅయి నిర్మాణరూపంలోకి రాలేదు. జాతీయైక్యతా ప్రచారంనుండి పార్టీని నిర్మించకపోవడంవలననే, జాతీయైక్యతాప్రచారంలో ఉద్భవించిన సమస్యలను పరిష్కరించలేక, పరిస్థితుల తోకబుచ్చుకొని గుడ్డిగా ముందుకుసాగాం. పార్టీలో ఉన్న యీ రాజకీయలోపం జాతీయైక్యతా ఉద్యమంలో నిర్మాణలోపంగా ప్రతిబింబించింది.

పై జెప్పబడిన లోపాన్ని ఎలాసవరించుకోవాలో, ప్రజాఉద్యమాలద్వారా ఎలాపార్టీయొక్క బలాన్ని అభివృద్ధిచెయ్యాలో జాతీయైక్యతా ఉద్యమాన్ని సాగించుతూ ఈ జాతీయసంక్షోభాన్ని ఎలా పరిష్కరించాలో చూదాం.

## జాతీయైక్యతా ఉద్యమం

ఇంతవరకూ జాతీయైక్యతా ప్రచారాన్ని ఆహారసమస్య, అధికధరల అలవెన్సు మొదలైన ప్రజల ఆర్థికకోర్కెలతో సంబంధంలేకుండా సాగించాం. జనరలు ఐక్యతానినాదాలను మాత్రమే ప్రచారం చేశాం. అంతేగాక ఈ జాతీయైక్యతా ప్రచారం వివిధ ప్రజా సంస్థలద్వారా సాగించలేదు. అందువల్ల ఇంతవరకూ ఈ ఐక్యతా ఉద్యమంలోకి ప్రజలు చురుకుగా పాల్గొనేలా చేయలేకపోయాం.

కనుక జాతీయైక్యతా ప్రచారంలోని జనరలు నినాదాలను ప్రజలదైనందిన కోర్కెలకు అన్వయించి, జాతీయైక్యతాప్రచారాన్ని వివిధ ప్రజా సంస్థలద్వారా



సాగించుతూ, జాతీయైక్యతను నిర్మించడం ఈ ప్లీనంయొక్క ముఖ్య బాధ్యతలలో ఒకటి. ఏ ఏ ప్రజల సమస్యలు తీసుకొని పనిజేస్తే జాతీయైక్యతా ఉద్యమంలోకి ఎక్కువమంది ప్రజాసామాన్యాన్ని తీసుకురావచ్చో ఈక్రింద వ్రాయబడుతున్నాయి.

(1) గాంధీజీ విడుదలకోసం బ్రహ్మాండమైన ప్రజాందోళనను సాగించాలి. గాంధీజీయొక్క నిరాహారదీక్ష పూర్తిఅయినప్పటికీ, గాంధీజీ విడుదల సమస్య ఎంత ప్రాముఖ్యమైనదో జాతీయైక్యతకు ఎలా దోహదమిస్తుందో వివరించబడింది. ప్రజాశక్తి, పీపుల్సువారులో రిగ్యులరుగా ఆవిషయమే ప్రాముఖ్యంగా వ్రాయబడుతున్నది కనుక దానిని తిరిగి ఇచట వ్రాయ నవసరంలేదు. కాని ఈ ప్రచారంలో వచ్చే కొన్ని లోపాలు మాత్రం ఇచట వ్రాయబడతాయి.

(క) "మాపార్టీ చెప్పినంత జరిగిందిచూశావా" అని కాంగ్రెసు యువకులను హేళనచేస్తూ, గాంధీజీ విడుదలకు ప్రాధాన్యత ఇయ్యకపోవడం. హేళనగా అనకపోయినా, మేము చెప్పినంత జరిగింది అని, మన పార్టీపాలసీ ఎంత సరియైనదో రుజువుచేయుటకయినా అనగూడదు. మన పార్టీపాలసీ సరియైనదని గాంధీజీ ఉత్తరాలే తెలిపినాయి. మనం ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. గాంధీజీ ఉత్తరాలు ప్రచురింపబడిన తరువాత; మనలను దేశద్రోహులని, బ్రిటిషు పంచమాంగదళమని నిందించిన అమాయక దేశభక్తులే, మనతో మాట్లాడటానికి సిగ్గుపడుతున్నారు. మనం వెనుకవిషయాలు ఎత్తితే వారు మననుండి దూరంగాపోతారు. కనుక వెనుక విషయాలు ఎత్తకుండా, గాంధీజీ విడుదలకు ఏమి చేయాలో వారితో సంప్రదించాళి.

(ఖ) గాంధీజీ పూర్తిగా మన పాలసీని అంగీకరించాడనుకోడంగూడా పొరబాటే. ఇంక గాంధీజీ వివిధజాతుల స్వయంనిర్ణయ సూత్రాన్ని అంగీకరించలేదు. కాని మనకు, గాంధీజీకి వున్న ఈ భేదాన్ని ప్రధానంగా చేయటం పొరబాటు. మనం మనకు, గాంధీజీకి ఉన్న భేదాలమీద ప్రాముఖ్యత ఇస్తే, కాంగ్రెసు యువకులను దూరంచేసుకుంటాం. కనుక ఇప్పుడు మనం కేంద్రీకరించాలిసింది గాంధీజీ విడుదలమీదనే.

(గ) కాంగ్రెసువాదులు చాలమంది విధ్వంసకార్యక్రమంలో పాల్గొన్నారు. కాని గాంధీజీ ఇప్పుడు అది కాంగ్రెసు కార్యక్రమంగాదని ప్రకటించాడు. పెరోలు మీదవచ్చిన ఆంధ్రా కాంగ్రెసు నాయకులుగూడా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఇచ్చినదని ప్రభుత్వం ప్రకటించిన సర్క్యులరుతో ఆంధ్రరాష్ట్రకాంగ్రెసుకమిటీకి సంబంధంలేదనీ, ఆవిషయాలు చర్చించబడినవనీ మాత్రమే చెబుతున్నారు. గాంధీజీ

ఈవిధ్వంసకార్యక్రమాన్ని మొదట్లో అంగీకరించాడాలేదా. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఆసర్క్యులరు ఇచ్చిందా లేదా మొదలైన వ్యర్థచర్యలతో కాలం పుచ్చ గూడదు.

ఈ పైజెప్పిన మూడులోపాలు రాయిజానికి దారితీసి, దేశభక్తులను పంచ మాంగదళం వైపుకు తోలడానికి ఉపయోగపడతాయి.

(ఘ) గాంధీజీ ఉత్తరాలద్వారా మన పనిచేసిపెట్టాడనుకోగూడదు. మనం కాంగ్రెసువర్కర్లు, ప్రజల దగ్గరకు వెళ్ళడం తరువాయిగావారు మన ఉద్యమంలోకి వస్తారని భ్రమపడగూడదు. గాంధీజీ తన పద్ధతులద్వారా కొంతమంది నాయకులే స్వాతంత్ర్యం తమ శక్తిద్వారా తేగలుగుతారనే దురభిప్రాయం కాంగ్రెసువర్కర్లకు ప్రజలకు కలుగజేశాడు. అందువల్లవారు గాంధీజీఉపవాసంవల్ల ఏదోవస్తుందని, నోట్లో వేళ్ళుపెట్టుకు నిరీక్షిస్తూ కూర్చున్నారు. ఇప్పుడు గాంధీజీ నిరశనవ్రతం పూర్తిఅయింది. కనుక ఇక లాభంలేదని నిస్పృహజెందుతున్నారు. ప్రజలు తాము గూడ గాంధీజీ విడుదలోద్యమంలో పాల్గొంటేనేగాని, గాంధీజీని విడుదలగావించ లేమని గ్రహించరు. కనుక వారు ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొనకుండా తప్పిం చుకోడానికి అనేక సాకులు చెబుతారు. వీరిని ఉద్యమంలోకి తీసుకురావడం చాల కష్టం. వీరు మార్క్సిస్టులుగాదని గుర్తుంచుకోవాలి: వీరితో అతి ఓపికగా చర్చించి గాంధీజీ విడుదలకు వారుగూడ పాల్గొనాలిసిన అవసరాన్ని గుర్తింపచెయ్యాలి. ఈ కష్టాన్ని మన వర్కర్లు గ్రహించకుండా కాంగ్రెసుయువకుల దగ్గరకుపోతే, వారిని కదపలేకపోవడం, తరువాత నిస్పృహజెందడం జరుగుతుంది. ముందు నెహ్రూ డీవియేషను తరువాత రాయిస్టు డీవియేషనుగా మారుతుంది.

(చ) ప్రజలను గాంధీజీ విడుదలకోసం సంఘటించడానికి బదులుగా, ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించడంతోనే పొద్దుబుచ్చగూడదు. ఇట్లాజేస్తే జైళ్ళలోకి త్రోయబడటం, పోరాటవాదులను ఆచరణలో అనుసరించడం జరుగుతుంది. ఇది నెహ్రూ వాదానికి దారితీస్తుంది.

(ఛ) గాంధీజీ ఉత్తరాలతో పంచమాంగదళం పూర్తిగా నాశనమయి పోయిందనుకోవడం పొరబాటు. పార్టీ ఆ ఉత్తరాల నాధారంగా తీసుకొని తీవ్ర ప్రచారంజేసి గాంధీజీ విడుదలకు ఎంతవరకు ప్రజలను ఐక్యపరుస్తున్నామో అంత వరకూ పంచమాంగదళాన్ని నాశనంచేస్తున్నామన్నమాట. గాంధీజీ ఉపవాసం రోజుల్లో "గాంధీజీని బ్రిటిషు సామ్రాజ్యవాదులు చంపుతున్నారు. గాంధీజీవిడుదలకు విధ్వంసకార్యాలను ఇంకా ఎక్కువచేయండి" అని ప్రజలనుద్రేకపరచి, గాంధీజీ



విడుదల సమస్యను ఇంకా వెనుకకు త్రోయప్రయత్నించారు. గాంధీజీ చచ్చిపోతే బాగుంటుందని వూహించారు. కాని ఇప్పుడు వారికోర్కె నెరవేరలేదు. కాని ఇంకా గాంధీజీ విడుదలకోసం విధ్వంసకార్యక్రమాన్ని ఎక్కువచేయమని యువకదేశ భక్తులను మోసగించవచ్చు. పైగా ప్రభుత్వ మవలంభించే ఈ గుడ్డిపాలసీవారి ప్రచారానికి దోహదమిస్తుంది.

## (2) ఆహార సమస్యనుగూర్చిన ప్రచారం ఆహార సభలుగా మారాలి.

ఇంతవరకూ మనం ఆహారసమస్యమీద పార్టీయొక్క జనరలు వినాదాలను ప్రచారంచేశాం. కొన్నిచోట్లమాత్రం ఈ ప్రచారం నిర్మాణ రూపంలోకి తీసుకు రాబడి ఆహార కమిటీలు ఏర్పరుప బడినవి. మనం దీనివల్ల ఆహార గలాటాలు దోపిడీలు జరుగకుండా కాపాడగలిగాం. గాని ఆసమస్యను పూర్తిగా పరిష్కరించ లేదు.

ప్రజలను అన్ని పార్టీలను ఆహారసమస్య పరిష్కారానికి సమీకరించ దానికి అవసరమైన ప్రచారంచేశాం. ఇక ప్రతి గ్రామంలోను, పట్టణంలోను ఉన్న స్థానిక ఆహార సమస్యలను ప్రాతిపదికగా తీసుకొని స్థానిక ఆహారసభలు ఏర్పరచాలి. ఆ యాజిల్లాల ప్రత్యేక పరిస్థితులనుబట్టి ప్రత్యేక బాధ్యతలు ఇవ్వబడాలి. ఆ కాన్ఫరెన్సులలో అన్ని పార్టీలతో గూడిన ఆహారకమిటీలు ఏర్పరచాలి. ప్రతి ఆహార కమిటీక్రింద వాలంటీరుదళం ఏర్పరుప బడాలి.

ఆహార సమస్యనుగూర్చి జాన్యువరీలో సమావేశమయిన రాష్ట్రకమిటీ సమావేశం ఆంధ్రరాష్ట్రానికి అన్వయించి వివరాలతో గూడిన ప్లానును ఇచ్చింది. దానిని పార్టీసభ్యులు అమలు జరపాలి. వాలంటీర్లను గూర్చిన తీర్మానం, తరువాత రాష్ట్ర కమిటీ పంపిన సర్క్యులరును అనుసరించి వాలంటీరుదళాలు ఏర్పరుపబడాలి.

రాష్ట్రకమిటీ సమావేశమయిన రోజులలోలేని రెండు కొత్త సమస్యలు ఉద్భవించాయి. ఒకటి పట్టణాలలో రేషనింగు. కొన్ని పట్టణాలలో అప్పుడే ఈపద్ధతిని ప్రవేశపెట్టింది. ఈపద్ధతిలో బీదల పరిస్థితులను గమనించకపోవడం, భాగ్యవంతులకు ప్రత్యేకత చూపడం, రేషనింగు కార్డులు సరిగా ఇంటిలోనివారి సంఖ్యనుబట్టి ఇయ్యకపోవడం మొదలైన ఎన్నో లోపాలు ఉన్నవి. మనం రేషనింగు పద్ధతిని వ్యతిరేకించరాదు. ఈపద్ధతిలో ఆయాచోటుల ఉన్న లోట్లను తొలగించడానికి పని జేస్తూ ఆహారకమిటీలను పనిచేయించాలి.

గమనించకుండ
రాయలసీమలోని కొన్ని గ్రామాలలో ప్రజల అవసరాలను
ప్రభుత్వోద్యోగులు ఆహారవస్తువులను బలవంతంగా తీసుకవెళ్ళి ఇష్టమొచ్చినంత
ఇయ్యడం చేస్తున్నారని వార్తలు వచ్చినాయి. కేంద్రప్రభుత్వం ఆహారపదార్థాలను
స్టాకుచేసి, తానే సరఫరాచేస్తానని ప్రకటించిందిగూడా. కనుక ఉద్యోగులు ఈవిధంగా
అన్ని గ్రామాలనుండి వారి అవసరాలను గమనించక రైతులవద్దనుండి బలవం
తంగా ధాన్యం తీసుకపోవచ్చు. ఇందుకు మనం ముందేమేల్కోవాలి. ఆ యా
గ్రామంలో ఎంతెంతగావాలో అంచనావేసి, మిగిలినదానిని ఇస్తామని ప్రభుత్వోద్యో
గులకు చెప్పాలి. ఈసమస్యమీద గ్రామాల్లో ఆహారకమిటీలను తేలికగా నిర్మించ
వచ్చు.
ఇంక ఆహారసమస్యవిషయంలో వచ్చే కొన్నిలోపాలనుగూర్చి చర్చించుదాం.
(క) ప్రాక్టికలు సమస్యలను తీసుకోకుండా ప్రభుత్వాన్నే విమర్శించడం
ఆహారరంగంలో నెగ్రహాసవాదం అవుతుంది. ఇందువల్ల పార్టీసభ్యులు జైళ్ళకు
పోవడం, లూటీలు అరాజకం ప్రోత్సహింపబడటం జరుగుతుంది. ఇది పంచమాంగ
దళం వాళ్ళకు సహాయంజేసినట్లు అవుతుంది.
(ఖ) ఇంతవరకూ ఆహారసమస్యను చాలవరకూ పార్టీఒక్కటే తీసుకు
పనిచేస్తూంది. ఈ ఆహారసభలకు మిగతా పార్టీలను, దేశభక్తులను, ప్రజలను విరి
విగా సంఘటించాలి. ముఖ్యంగా వర్తకులు, స్త్రీలు వచ్చేటట్లుచెయ్యాలి. ఆహారసభ
మరొకపార్టీసభ గాగూడదు.
(గ) ఆయా స్థానిక ఆహారసభలలో పెట్టేకోర్కెలు స్థానిక విషయాలకు
సంబంధించినవిగాను, నిర్దిష్టమైనవిగా వెంటనే తీర్చుటకు వీలైనవిగాను ఉండాలి;
జనరలుగా ఉండగూడదు. జాతీయప్రభుత్వంక్రిందనో, లేక సోషలిస్టుప్రభుత్వం
క్రిందనో అమలు జరుపటానికి వీలుండే ఊహామాత్రమైన కోర్కెలు కోరరాదు.
(ప్రభుత్వం కోఆపరేటివులు పెట్టాలి, వ్యాపారమంతా ప్రభుత్వంచేతుల్లోకి తీసుకొని
పంపకవిధానాన్ని ఆర్గనైజు చెయ్యాలి. రైతుల అప్పులన్నీ రద్దుచేయబడాలి
మొదలైనవి)
(ఘ) స్థానిక ఆహారసభలు జరపడంతోనే ఆహారసమస్య పరిష్కరింపబడిన
దనుకోరాదు. ఆ కోర్కెలను తీసుకొని పనిచెయ్యాలి. ఎంతవరకు మనం ఆహార
సమస్యమీద ప్రజలను ఐక్యపరుస్తామో, అంతవరకూ ప్రభుత్వాన్నుండి మనం
కోర్కెలు సాధించగలుగుతాం; అంతవరకూ ఆహారసమస్యను పరిష్కరించగలు
గుతాం. ఉదాహరణకు మహారాష్ట్రలో ధులియా అనే పట్టణంలో కాంగ్రెసు,



హిందూ మహాసభ, ముస్లింలీగులనుగూడ ఐక్యపరచుటచేత ప్రభుత్వం ఆహారపదార్థాల పంపకం అంతా ఆహారకమిటీ చేతుల్లో పెట్టింది.

స్థానికోద్యోగులు జిల్లాలనుండి ఆహారపదార్థాలు ఎగుమతిగాకుండా అనాలోచితంగా నిషేధించడం, ప్రభుత్వం ఆహారపదార్థాల సప్లయికి రైల్వేసౌకర్యాలు కల్గించకపోవడం, తిండిదొంగల కుతంత్రాలను ప్రభుత్వం భగ్నంచేయలేకపోవడం మొదలైన ఎన్నో సమస్యలు పరిష్కరింపబడితేనేగాని ఆహారసమస్య పూర్తిగా పరిష్కరింపబడజాలదు. ఈ సమస్యలను స్థానికకమిటీలు పరిష్కరించలేవు. ఆహార ఉద్యమం క్రమక్రమంగా అభివృద్ధిచేయబడి, పోనుపోను ఎక్కువప్రజలను సమీకరించుతూ జిల్లాకమిటీలు, రాష్టకమిటీలు, చివరకు యావద్భారత కమిటీస్థాపింపబడాలి. అప్పుడు ఈ సమస్య పూర్తిపరిష్కారానికి 40 కోట్ల భారతీయుల వత్తిడి ఒక్కసారిగా ప్రభుత్వంమీద తేగలుగుతాం. అప్పుడు జాతీయ ప్రభుత్వాన్నిసాధించి ఆహారసమస్యను జాతీయసంక్షోభాన్ని పరిష్కరించగలుగుతాం.

ఆహారసభల్లో ఆహారవస్తువుల విషయమేగాక కిరసనాయిలు, అగ్గిపెట్టెలు మొదలైన ప్రజలకు అవసరమయ్యే ఇతరవస్తువులనుగూర్చికూడ ఆలోచించాలి.

## (3) ఉత్పత్తి సభలు (Production Conferences)

మనం మన జనరలు రాజకీయపాలసీని కార్మికులలో ప్రచారం చేశాంగాని, కార్మికరంగంలో మన రాజకీయపాలసీ యైన ఉత్పత్తిపాలసీని సరిగా ప్రచారంచేయలేదు. అందువలన ఇంకనూ కార్మికులు దేశరక్షణకు ఉత్పత్తిని ఎక్కువచేయవలసిన అవసరాన్ని, దానిని కాపాడాలిసిన అవసరాన్ని పూర్తిగా గ్రహించలేదు.

ఉత్పత్తి ఎక్కువచేయడమంటే నిరుద్యోగాన్ని ఎక్కువచేయడమనీ, కార్మికులమీద ఇంకా ఎక్కువ పనిని వేయడమనీ పూర్వపుదృష్టితోనే కార్మికులు ఆలోచించుతున్నారు. ఈరోజుల్లో ఉత్పత్తిని ఎక్కువచేసినప్పటికీ నిరుద్యోగం రాదనీ, దేశం ఫేసిస్టులబారినుండి రక్షింపబడి జాతీయప్రభుత్వం సాధించడానికి అదే కార్మికుల డ్యూటీ అనీ కార్మికులు గ్రహించుటలేదు. పైగా ఉత్పత్తిని ఎక్కువచేయడం ద్వారా ప్రజలను తమ కోర్కెలవెనుక సమీకరించగలుగుతామనీ, అందువల్ల వారి కోర్కెలు త్వరగా సమ్మె అవసరం లేకుండానే సిద్ధించుతాయనీ, తద్వారా జాతిని కార్మికవర్గపాలసీవెనుక ఐక్యపరచి జాతీయప్రభుత్వాన్ని సాధించగలుగుతామనీ గ్రహించుటలేదు. ఉదాహరణకు ప్రభుత్వం చౌకగుడ్డ తయారుచేస్తామని ఎన్నో నెలలనుండి ప్రజలకు ఆశపెడుతోంది. కాని మిల్లు యజమానులు అంగీకరించ[illegible]

ప్రజలకు బట్టలమిల్లుల కార్మికులు బలపరచితే, ప్రజలకు
లేదు. ప్రజలయొక్క ఈ కోర్కెను బట్టలమిల్లుల కార్మికులు బలపరచితే, ప్రజలకు
కార్మికవర్గం యడల ఎంతో ప్రేమ, గౌరవం ఏర్పడుతుంది.
ఇట్లే రైల్వేకార్మికులు వస్తువుల సరఫరాలలో జరుగుతున్న ఆలస్యాన్ని
అరికట్టి రహదారి సౌకర్యాలు ఇప్పుడున్న రైలుపెట్టెలతోనే అభివృద్ధిచేయగలమని
ప్రకటించితే, ప్రజలు రైల్వేకార్మికులు కోరుతున్న అధికధరల అలవెన్సుకు సపోర్టు
చేయరా ? కలకత్తా ట్రాము కార్మికులు విమానదాడుల సందర్భంలోగూడా ప్రాణా
లను లెక్కచేయక ప్రజలకు సేవజేసి, ప్రజలయొక్క ఆదరాభిమానాలను గడించ
లేదా ?

ఆహారపదార్ధాల ధరలు విపరీతంగాపెరిగిపోవుట దాని కనుగుణ్యంగా కార్మి
కుల జీతాలు పెరగకపోవుటవలన కార్మికుల జీవితం దుర్భరమయింది. అందుచేత
భారతదేశమంతటా సమ్మెలు జరగడానికి సిద్ధంగా ఉన్నవి. అప్పుడే జి. ఐ.పి,
బి. బి. సి. ఐ., యం. యస్. యం, రైల్వేకార్మికులు సమ్మెనోటీసులు ఇచ్చారు.
భారతదేశం ఆగస్టు 9 న ఏస్థితిలో ఉందో కార్మికవర్గం ఈరోజున అటువంటి
స్థితిలో ఉన్నదని కామ్రేడ్ జోషీ తన రిపోర్టులో చెప్పాడు. ఈ పరిస్థితులలో
కార్మికవర్గాన్ని చక్కగా కార్యక్రమమిచ్చి పార్టీ నడపకపోతే అల్లకల్లోలం అరాజ
కం వ్యాపించుతుంది. ఉత్పత్తివిధానం భగ్నమవుతుంది. దేశానికి ఫేసిస్టుదాడి ప్రమా
దం ఎక్కువౌతుంది. పంచమాంగదళం ఈ పరిస్థితిని ఉపయోగించుకొని పార్టీని
కార్మికవర్గానికి దూరం చేయజూస్తుంది.

మన ఉత్పత్తి విధానాన్ని చక్కగా కార్మికులలో ప్రచారం చేసినప్పుడే.
సాధ్యమైనంతవరకూ సమ్మెలను జరుగకుండాచూచే పార్టీపాలసీని, వారి కోర్కె
లకు ద్రోహంచేయడంగా పరిగణించరు. అది దేశరక్షణకు ఎలా సహాయభూతంగా
ఉంటుందో తెలుసుకుంటారు. ఈ ఉత్పత్తిసభల్లో బోనసు, అధికధరల అలవెన్సు
మొదలైనకోర్కెలు మన ఉత్పత్తి విధానంలో ఒక భాగంగా మనం పెట్టాలి. ప్రతి
పరిశ్రమకు స్థానిక పరిస్థితులనుబట్టి నిర్దిష్టమైన, వెంటనే పరిష్కరించడానికి వీలైన
కోర్కెలను ఆ సభల్లో పెట్టాలి.

ఈ కాన్ఫరెన్సులముందు, తరువాత కార్మికసంఘాలలో సభ్యులను చేర్చాలి.

జాతీయ ఐక్యతలో ఒక భాగంగా కార్మికవర్గ ఐక్యతను నిర్మించడానికి
ఉత్పత్తిసభలు ఉపయోగపడాలి. "ఉత్పత్తిని రక్షించడం, ఎక్కువచేయడం కార్మి
కుల దేశభక్తిపూరితమైనవిధి, కార్మికునికి న్యాయమైన జీతం ఇప్పించడం దేశ
ప్రజల కర్తవ్యం" అనే నినాదాలతో ఈ సభలు జరపబడాలి.



మన పార్టీ కామ్రేడ్సు సామ్రాజ్యవాద యుద్ధదశలోవలె "ఇవి కార్మికుల న్యాయమైన హక్కులు గనుక తీర్చాలి" అనే విధంగా ప్రచారంచేసేవారు. ఇప్పుడు "ఉత్పత్తిని ఎక్కువజేయడానికి, కాపాడడానికి కార్మికుల కోర్కెలు నెరవేర్చాలి" అని ప్రచారం చెయ్యాలి. ఇప్పుడు కామ్రేడ్స్ కార్మికుల కోర్కెలను "ఉత్పత్తిని కాపాడుట" అనే దృక్పధాన్నుంచి పరిశీలించాలి.

కామ్రేడ్సు సభలుపెట్టేముందు కార్మికులలో వీధిమీటింగులు, ఇళ్ళలో మీటింగులద్వారా మన ఉత్పత్తిపాలసీని కార్మికులలో ప్రచారంచెయ్యాలి.

కామ్రేడ్స్ మరొకవిషయం జ్ఞప్తియందుంచుకోవాలి. రాష్ట్రకమిటీ కార్మిక సంఘాలమీద వ్రాసుచేసిన తీర్మానంలో కార్మికుల ప్రతినిధులు, యజమానులతో గూడిన జాయంటుబోర్డులకోసం ప్రయత్నించమని సలహాఇచ్చింది. పోలిట్ బ్యూరో ప్రచురించిన పార్టీ లెటరులో బ్రిటిషు కార్మికులు ఇట్టి జాయింటుబోర్డులద్వారా ఉత్పత్తికి ఎలాతోడ్పడుతున్నారో వివరించబడింది. దీన్నిబట్టి మన కామ్రేడ్స్ కార్మికుల్లలో పార్టీ ఉత్పత్తి పాలసీని ప్రచారం చేయుటకు బదులు అట్టి జాయంటు బోర్డులకొరకై ప్రయత్నించవచ్చును. ఇది ఎండమావులవెంట పరుగెత్తినట్లు అవతుంది. బ్రిటనులో ప్రజాస్వామిక హక్కులుండుటవలన, కార్మికులకు ప్రభుత్వ నిర్వహణలో కొద్దిగానో గొప్పగానో భాగముండుటవలన పెట్టుబడిదార్లను లొంగదీయగలుగుతున్నారు. అట్టి అవకాశాలులేని మన బానిసదేశంలో కార్మికులను పెట్టుబడిదార్లు లెక్కచేయరు. కనుక ఉత్పత్తిసభల్లో ఉత్పత్తిపాలసీని ప్రచారంచేయుట. చౌకగుడ్డ మొదలైన డిమాండ్సుకోరుట చెయ్యాలి. కాని జాయంటు బోర్డులకోసం వెంటనే ప్రాకులాడగూడదు.

## (4) అధికాహారోత్పత్తి

అధికాహారోత్పత్తికోసం ఆంధ్ర మలబారులలోమాత్రమే కొంత ప్రయత్నం జరిగింది. ఆంధ్రరాష్ట్రంలో ప్రభుత్వ కమ్యూనిక్కు ననుసరించి కొన్నిచోట్ల వ్యవసాయ కూలీలను బీదరైతులను ఐక్యపరచి కొన్ని బంజరు భూములు వారి కిప్పించగలిగారు. అటువంటి ప్రజాఐక్యత సాధించబడనిచోట్ల స్థానికాధికారులనుకట్టుకొని వందల యకరాలు ధనికరైతులు, షాహుకార్లు తీసుకొని తిరిగి కౌలుకిచ్చారు. ప్రజాఐక్యత సాధించినచోట్ల స్థానికాధికార్ల ఆటంకాలను త్రోసివేయగలిగాం. కాని మిగతాచోట్ల రైతుల కూలీల మధ్య చీలికలుపెట్టి, కేసులుపెట్టి అధికాహారోత్పత్తికి అనేక ఆటంకాలు పెట్టారు.

మద్రాసుప్రభుత్వం ఖాళీగా పడివున్న భూములను కొద్ది కౌలుమీద సాగుకిప్పిస్తామని కమ్యూనిక్కు ఇచ్చింది. ఇప్పుడు జమీందార్ల స్వాధీనంలో సాగుకులాయక్కైన అనేక యకరాల బంజరుభూమి ఖాళీగా పడిఉంది. అటువంటి భూములకు రైతులు, కూలీలచేత పిటీషన్లు పెట్టించవచ్చును.

అంతేగాక ఒక పంట పండించే స్థానే రెండు వరిపంటలు పండించడం, ములకభూములలో ఒక ప్రత్యేకరకమైన పంటపండించడం (బెంగాలులో లోతు నీళ్ళలో పండే వరి ఉందట) ప్రత్తి వేరుశనగ పుగాకు మొదలైన వ్యాపారపంటల స్థానే ఆహారపంటలను పండించడం మొదలైన పనులద్వారా అధికాహారోత్పత్తిని ప్రోత్సహించాలి. పార్టీ కార్మికుల్లో కూడా ఇందులో ముందంజవేసి రైతులకు ఆదర్శప్రాయంగా ఉండాలి.

ప్రభుత్వం వద్దనుండి బంజరుభూమి, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ అప్పులు మొదలైనవి రైతుసంఘాలు, ఆహారకమిటీలద్వారా కోరి సంపాదించాలి. ఈ అధికాహారోత్పత్తినిగూర్చి రాష్ట్రకమిటీప్లీనం సమావేశం ప్యాసుచేసిన తీర్మానం విపులంగా ఉంది. దాన్ననుసరించి పనిచెయ్యాలి.

అధికాహారోత్పత్తి విధానంద్వారా గ్రామాలలో నివసించే ప్రజలకు పట్టణ ప్రజలకు మధ్య ఐకమత్యం ఏర్పరచడానికి ఉపయోగపడుతుంది. పట్టణప్రజలద్వారా గూడ ఈ రైతుల కోర్కెలను సపోర్టుచేయించవచ్చు.

## (5) విద్యార్థుల వేసంగి కార్యక్రమం

బొంబాయి కలకత్తా పట్టణాలలోతప్ప భారతదేశమంతటా ఆహారసమస్యలో విద్యార్థులు జోక్యం చేసుకోలేదు. వారికి దేశంలో ఆహారసంక్షోభం కనబడలేదు. ఇకనైన ఈ నిర్లక్ష్యం పోగొట్టాలి. ఇప్పుడు పరీక్షలు గనుక ప్రజా ఉద్యమంలోకి తీసుకురావడం అసంభవం, పరీక్షలు అయిన వెంటనే ఉత్సాహంగల విద్యార్థులను తీసుకొని, వారికి తర్ఫీదు ఇచ్చి ఆహార సమస్యనుగూర్చి, గాంధీజీ విడుదలను గూర్చి ప్రచారం చేయించాలి. ఈ విషయంలో ఆంధ్రరాష్ట్ర విద్యార్థిసంఘం ఒక కార్యక్రమం ఇచ్చింది.

విద్యార్థులు పార్టీపాలసీతో సంబంధం ఉంచుకునేందుకు, పెట్టీబూర్జువా చత్తను చదివి చెడిపోకుండాను, సాధ్యమైనంతమంది విద్యార్థులను స్టూడెంటు, పీపుల్సువారు, ప్రజాశక్తులకు 3 నెలల చందాదార్లుగా చేర్చాలి.



## ప్రజాసంస్థల నిర్మాణం

ప్రజాసంస్థలను నిర్మించుట, పార్టీని నిర్మించుట వేరువేరు పనులుగా భావించబడుతున్నాయి. ఇదిపోవాలి. ప్రజాసంస్థలను బలపరచడమంటే జాతీయైక్యతకు ప్రజా పునాదిని నిర్మించుట యని గ్రహించాలి.

ఇందుకు ప్రతి ప్రజా ఆందోళనాప్రచారోద్యమానికి ముందు వెనుకనూ అన్ని ప్రజాసంస్థలలోను సభ్యులను చేర్పించాలి. ఈవిధంగా ప్రతి ఆందోళనా ప్రచారోద్యమంలోను (Campaign) ప్రజాసంస్థల్లో చాల ఎక్కువమంది సభ్యులు చేర్పించబడలేదంటే, ఆ ఉద్యమం కమ్యూనిస్టు పద్ధతిమీద గాక బూర్జువా పద్ధతుల ననుసరించి నడపబడుతున్న దన్నమాట. నాయక శిఖామణులు ప్రజాసామాన్యానికి ధర్మపన్నాలు చెప్పునట్లుగా పనిజరుగుచున్నది గాని, కమ్యూనిస్టులుగా ప్రజలను ఆర్గనైజుచేయడం లేదన్నమాట. సరిగా జరగాలంటే:—

(1) రాష్ట్రకమిటీ కోటాలను నెలసరిపద్ధతిమీద, జిల్లాకమిటీలు 15 రోజుల పద్ధతిమీద సెల్లులకు నిర్ణయించాలి.

(2) ప్రతి కాన్ఫరెన్సుకు తీసుకురావాలసిన జనాభాకుగూడ కోటాలు నిర్ణయించాలి. (ఇంతకు పూర్వం మిగతా అన్నిటికీ కోటాలుఉన్నవిగావి, కాన్ఫరెన్సుకు లేదు)

(3) ప్రాప్తకాలజ్ఞంగా వస్తున్న సమ్మెలను ఆర్గనైజుచేసి, పంచమాంగదళం చేతుల్లో పోకుండా కాపాడటానికి, ప్రతి కార్మికకేంద్రంలోనూ రెడ్‌గార్డ్సును ఏర్పరచి తర్ఫీదు ఇయ్యాలి.

(4) ప్రతి కాన్ఫరెన్సుకు రావలసిన స్త్రీసామాన్యం కోటాలుగూడ నిర్ణయించాలి, జపానుదాడి ప్రమాదమున్న రాష్ట్రాలలోను ఇతర రాష్ట్రాలలో అవకాశమున్నచోట్ల ప్రత్యేక మహిళా సంఘాలను ఏర్పరచాలి.

## పార్టీని నిర్మించుట

(1) మనపార్టీ నిషేధింపబడినరోజుల్లో అతివాదపార్టీలలో ఒక పెద్దపార్టీగా ఉండేది. అటుతర్వాత కాంగ్రెసు, లీగు తరువాత పెద్దపార్టీగా అభివృద్ధిచెందింది. దీనితో మనం సంతృప్తిబడి కూర్చోగూడదు. ఇప్పుడు కాంగ్రెసు లీగు పార్టీలతో సమాన ప్రతిపత్తిగలిగి, వివిధజాతుల స్వయం నిర్ణయసూత్రం మీద అసెంబ్లీయన్న

ఐక్యత నిర్మించగలిగిన ప్రజాపార్టీగా కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధిచెందాలి. లేకపోతే దేశంతోపాటు మన పార్టీగూడ జాతీయ సంక్షోభంలో మునిగిపోతుంది. జాతీయైక్యత సాధించడానికి మనపార్టీ తన పాత్రను నిర్వహించిందా సోదరపార్టీలైన ఫ్రాన్సు, చైనా, స్పెయిన్ పార్టీలవలె ఎంతో అభివృద్ధి చెందుతుంది. కామ్రేడ్స్ నేడు పార్టీయొక్క పాత్రను, తమ భుజాలమీద ఉన్నభారాన్ని గుర్తించాలి.

(2) పార్టీ ప్రజాపార్టీగా తయారవడానికి పెద్ద ఆటంకం పార్టీలోపలనేఉంది. రాష్ట్రకమిటీలు ముఖ్యంగా బొంబాయి బెంగాల్ కమిటీలు, పార్టీసభ్యులను చేర్చుకొనుటలో సెక్టేరియన్ దృక్పథం అవలంబించుతున్నారు. బొంబాయిలో ఎంతో బ్రహ్మాండమైన కార్మికోద్యమం ఉన్నప్పటికీ పార్టీసభ్యుల సంఖ్య 300. రెడ్‌గార్డ్సు 400. ప్రభుత్వం లెక్కలప్రకారమే బొంబాయిలో పార్టీ ఉత్సాహవంతులు 1500 మంది ఉన్నారు. వీరంతా పార్టీలో చేర్చుకోబడలేదు. వీరికి రాజకీయ పరిజ్ఞానం కలుగజేసి పార్టీలో చేర్చుకుంటామని రాష్ట్రకమిటీ చెబుతుంది. అక్కడ మనపార్టీ నాయకులు కార్మికవర్గంమీద 'దాదా'లవలె ప్రవర్తించుతారు. తాము పార్టీలోకి వచ్చినట్లుగానే, ఆమిలిటెంట్సుగూడ రావాలని కోరుతారు. ఇప్పుడు ప్రజలలో పని వత్తిడిగా ఉండుటవలన అవకాశంలేదనీ, తరువాత మిలిటెంట్సుకు తర్ఫీదు ఇచ్చి చేర్చుకుంటామని చెబుతారు.

మరొక ఉదాహరణ:— కలకత్తా విద్యార్థిఉద్యమం భారతదేశానికే ఆదర్శప్రాయమయినది. అయినప్పటికీ మొదట 12 మంది విద్యార్థిపార్టీ సభ్యులుమాత్రమే ఉండేవారు. పార్టీకేంద్రంయొక్క వత్తిడివల్ల 30 వరకూ సభ్యత్వం పెంచబడింది. కలకత్తాలోనే 450 మంది విద్యార్థి మిలిటెంట్సు ఉన్నారు!

చిట్టగాంగులో 14 మంది పూర్తిగా పనిజేసే స్త్రీమిలిటెంట్సు ఉంటే 4 గురు మాత్రమే పార్టీసభ్యులు. విద్యార్థులు పార్టీలో చేర్చుకోబడేముందు సోవియటు కమ్యూనిస్టుపార్టీచరిత్రలో పరీక్షలు పాసుగావాలట!

భారతదేశమంతటా అంచనావేస్తే వివిధప్రజారంగాలలో అనేక పోరాటాలు నడిపినందువల్ల పైకివచ్చిన మిలిటెంట్సు ఒక పార్టీసభ్యునికి 4 మంది చొప్పున ఉన్నారు. ఇప్పుడు పార్టీసభ్యత్వం 10000. మిలిటెంట్సు 40000 మందితో కలుపుకొని తక్షణం మొత్తం 50000 మంది పార్టీసభ్యులను చేయడం ఏమీ అసాధ్యమయినపనిగాదు.



## పార్టీయొక్క గత 15 సంవత్సరాల సాంప్రదాయం

ఇప్పటి రాష్ట్రనాయకులలో అత్యధిక సంఖ్యాకులు అధ్యయనతరగతుల ద్వారా మార్క్సిస్టు గ్రంధాలను వల్లించి, చాలకాలం ట్రేడుయూనియను లేక ఇతర ఉద్యమాలలో పనిచేసినతరువాత తీసుకోబడ్డారు. పార్టీలోకి కార్మికవర్గంలో నుండి వచ్చినవారికి అధ్యయన తరగతులుపెట్టి తరువాత తీసుకోబడేవారు. ఆరోజుల్లోపార్టీ చాల శైశవదశలో ఉండుటవలన, పార్టీకి రాజకీయ ప్రాక్టికలు అనుభవంలేకపోవుట వలన ఆరోజుల్లో అది అవసరమైనది. నేడో, పార్టీతన గత 15 సంవత్సరాల కృషివల్ల సామాన్య ప్రజల రాజకీయస్థాయిని, వర్గచైతన్యాన్ని శిక్షణను చాలఎక్కువచేసింది. పూర్వంపార్టీలో చేర్చుకోబోయేముందు పార్టీపాలసీ, సిద్ధాంతాలు చెప్పాలిసివచ్చేది. ఇప్పుడు ప్రజలు అనేకమీటింగులకు హాజరయి పార్టీనాయకులు పార్టీయొక్కపాలసీ, సిద్ధాంతాలనుగూర్చి ఇచ్చిన ఎన్నో ఉపన్యాసాలను విన్నారు. అంతేగాక పార్టీనడిపిన అనేకపోరాటాల్లో పాల్గొని చూచి పార్టీయొక్క పాలసీ, సిద్ధాంతాలను ఆచరణలో ఎలాఉంటాయో చూచారు. వీరిలోనుండి పైకివచ్చిన మిలిటెంట్సుకు ఈ రాజకీయ ప్రాక్టికలు అనుభవముంటుందిగదా? 15 సంవత్సరాల పూర్వం మిలిటెంట్సుకు, ఇప్పుడువచ్చే మిలిటెంట్సుకు ఎంతభేదముంది! ఆరోజుల్లో మిలిటెంటు అధ్యయన తరగతుల్లో మార్క్సిజాన్ని వల్లించినా అది ఆచరణలోకి రాని ఊహా మాత్రమైన(abstract) సిద్ధాంతమే! ఇప్పటి మిలిటెంటుకు మార్క్సు సిద్ధాంతాలు నిర్దిష్టంగా తెలియకపోయినా, సోషలిజంఅంటే వ్యక్తి ఆస్తిని రద్దుజేసి, అంతా కష్టపడి అంతా అనుభవించడమని తెలుసు. పార్టీపాలసీ పాయింటు తరువాత పాయింటుగా తెలియకపోయినా జనరలుగా తెలుసు; అంతేగాక తాను దానిని ప్రజల్లో అమలు జరుపుతున్నాడు.

కనుక 15 సం॥ నాడు పార్టీలోకి సభ్యులను ఏవిధంగా చేర్చుకున్నామో నేడుగూడ ఆవిధంగానే పార్టీలోకి చేర్చుకోవాలనడం, మార్క్సిజాన్ని అర్థంచేసుకోకపోవడమే! ప్రజలు, ప్రపంచం ఎంత మారిందో గ్రహించక పోవడమే! గత 15 సంవత్సరాలనుండి పార్టీజేసిన కృషిఫలితాన్ని పార్టీసాంప్రదాయాన్ని తెలుసుకోలేకపోవడమే! మాటల్లో మార్క్సిజాన్ని వల్లించినా, ఆచరణలో మార్క్సిజాన్ని వదలిపెట్టి భావవాదాన్ని స్వీకరించడమే అవుతుంది.

అప్పుడు మార్క్సు లెనిన్ గ్రంధాలను పఠించి యువకులు పార్టీలోకివచ్చారు. ఇప్పుడు టాన్యా (సోవియటు వీరయువతి) జీవిత చరిత్ర చదివి పార్టీలోకి వస్తారు

అని కామ్రేడ్ జోషి చెప్పాడు. ఆరోజుల్లో మార్క్సు సిద్ధాంతాన్ని చదివి పార్టీలోకి వచ్చారు. నేడు ఆసిద్ధాంతం అచరణలో పెట్టడాన్ని చూచి పార్టీలోకి వస్తారు.

**ఆంధ్రలో** :- బెంగాలు బొంబాయి రాష్ట్రాల్లోవలె పార్టీసభ్యులను చేర్చుకోవడంలో సెక్టేరియను దృక్పథంలేకపోయినా పైజెప్పబడిన మార్క్సిస్టు దృక్పథంతో మాత్రం పనిచేయలేదు. ప్రజల్లో పార్టీచేసినపనివల్ల మిలిటెంట్సుపైకిరావడం అందులో పార్టీపత్రికలను, పుస్తకాలను సొంతంగా చదివి అర్ధంచేసుకోగలిగిన విజ్ఞానమున్నవారిని పార్టీలోకి తీసుకోవడం, మిగతావారిని వారి ఖర్మకు వదలివేయడం అలవాటుగా జరుగుతూఉంది అందువల్ల చదువురాని బీదరైతులు, వ్యవసాయకూలీ కార్మిక మిలిటెంట్లు కొంతమంది మరల రాజకీయాలనుండి విరమించడం, కొంతమంది డబ్బాలవలె తయారై రాజకీయంగాను, నైతికంగాను పతనమై పార్టీకే ఎదురు తిరగడం, మరికొంతమంది మూఢ విశ్వాసంతో పార్టీని అంటిపట్టుకు ఉండటం జరుగుతూఉంది. ఈవిధంగా గ్రూపు తరువాత గ్రూపు మిలిటెంట్సు కధ తిరిగి జరుగుతూ (repeat) ఉంది. ముఖ్యంగా ఈవిధంగా వ్యవసాయకూలీ రంగంలో జరుగుతూఉంది. వీరిని పార్టీలోకి తీసుకొని చదువనూ వ్రాయనూ నేర్పి, రాజకీయ చైతన్యం గలుగజేయడానికి తగిన ఓపిక పార్టీ ఆర్గనైజర్లలోలేదు. బ్రిటిషుప్రభుత్వం చదువనూ వ్రాయనూ ఉచితంగా నేర్పితే వీరు వారిని పార్టీలోకి తీసుకొని పనిచేయించుకొంటారు.

1929 నుండీ నేటివరకు భారతపార్టీలోఉన్న పెద్దలోటు ప్రజాపోరాటాలలో పైకివచ్చిన మిలిటెంట్సును పార్టీలో చేర్చుకొని వారికి రాజకీయ పరిజ్ఞానం కలుగజేయలేకపోవుటే! అందువలననే ప్రతిదశలోను తన రాజకీయ నినాదాలను పూర్తిగా అమలు జరుపలేకపోయింది.

## (3) పార్టీసభ్యుల అర్హతలు

(క) పార్టీయొక్క కార్యక్రమాన్ని పాలసీని అంగీకరించితేచాలు, అర్ధం చేసుకోనవసరంలేదు. అంటే పార్టీలోకి చేరడానికి ఉత్సాహంగాఉండే మిలిటెంటు పార్టీపాలసీని అస్పష్టంగా తెలుసుకొనిఉంటాడు. దాన్ని అర్ధం చేసుకోవడమంటే చదివి పూర్తిగా అవగాహన చేసుకోవడం. (ఇప్పుడు చాలమంది పార్టీసభ్యులు పార్టీ కార్యక్రమాన్ని పాలసీని నిర్దిష్టంగా ఇది అని చెప్పలేరు) అతడు విషయాలు తెలుసుకోవడానికికుతూహలంగా ఉండాలి. అతనిలో విషయాలు తెలుసుకొని అభివృద్ధి



కావాలనే కుతూహలంఉండి,చక్కని పార్టీసభ్యుడుగా అభివృద్ధిఅయ్యే లక్షణాలు ఉన్నవో లేవో పార్టీకమిటీలుచూడాలి.

(ఖ) యూనిటు డిసిప్లిను ననుసరించడానికి అంగీకరించాలి. అంటే పార్టీ యడల భక్తి విశ్వాసాలుఉంటే సరిపోదు. మిలిటెంట్సు అందరికీ ఇవి ఉంటాయి. చూడవలసింది అతడు నలుగురితో కలిసి నిర్మాణయుక్తంగా పనిచేయగలడేమో చూడాలి. మనపార్టీ మిగతా పార్టీలవంటిది గాదనీ, పాలసీని అంగీకరించి ఏదో పనిచేస్తే చాలదనీ, తన యూనిటుక్రింద శిక్షణతో పనిచెయ్యాలని మిలిటెంటుకు చెప్పాలి.

(గ) వారానికి కొన్ని నిర్ణీతగంటలు పనిచెయ్యాలి. అతనికి ప్రజలమధ్య పనిచేయగల శక్తి ఉన్నదీలేనిదీచూడాలి. ఎందువల్లనంటే మనపార్టీ ప్రజల్లోతీవ్రంగా పనిచేసిగాని ఆశయాన్ని సాధించలేదు. మిలిటెంటు విజ్ఞానం సంపాదించాలన్నా అభివృద్ధికావాలన్నా ప్రాక్టికలుపని చెయ్యాలి.

## (4). పార్టీసభ్యులకు మిలిటెంట్లకు మధ్యనున్నతరగతుల నన్నిటినీ రద్దుచెయ్యాలి.

ప్రస్తుతం బెంగాలులో పార్టీసభ్యులుగాక మూడు తరగతుల మిలిటెంట్లు ఉన్నారు. ఒక తరగతిలోనుండి మరొక తరగతిలోకి ఈ మిలిటెంట్లు ప్రమోటు చేయబడతారు.

బొంబాయిలో పార్టీసభ్యులు, సహాయకసభ్యులు, సానుభూతిపరులు అను మూడు తరగతులున్నాయి.

కొన్నిచోట్ల పార్టీసభ్యులు, కాండిడేట్సు (వోటింగు హక్కులేకుండా సెల్లు మీటింగుల్లో పాల్గొనే కొత్తసభ్యులు) సానుభూతిపరులు అనేతరగతు లున్నాయి.

మనంపూర్వం మిలిటెంట్లను తీసుకొని అభివృద్ధిచేసి పార్టీలోకి తీసుకోకుండా ఉన్నందుకు ఫలితంగా ఇప్పుడు పార్టీసభ్యులు, మిలిటెంట్లు అని రెండు తరగతుల నుంచవలసివస్తుంది. మేడేలోపల ఇప్పుడుఉన్న మిలిటెంట్ల నందరినీ పార్టీలోకి తీసుకోవాలి. పనికిరానివారిని ఏదోఒక ప్రజాసంఘంలో సభ్యులుగా ఉంచాలి. ఇప్పుడుతీసుకున్న కోటాలను పూర్తిచేయడం, ఇతర బాధ్యతలను నెరవేర్చడం చేసిన తరువాత మేడేనుండీ సహాయకసభ్యుల గ్రూపులుండవు. మిలిటెంట్లు ప్రజాసంస్థలనుండి నేరుగాపార్టీలోకి కాండిడేట్లుగా తీసుకోబడతారు. పార్టీకి ప్రజాసంస్థలకు మధ్యమరే ఇతరయూనిట్లు ఉండవు. వెంటనే మిలిటెంట్లను

చేర్చుకోడానికి, తర్ఫీదు ఇయ్యడానికి పనిచేయించడానికి, జిల్లాకమిటీలు ప్రోగ్రాము వేసుకోవాలి.

(1) ప్రజా ఆందోళన ప్రచారోద్యమాలద్వారా మిలిటెంట్లందరిని ఏక్టివైజు చెయ్యాలి.

(2) వారిచేకోటాపద్ధతిని పనిచేయించి వానిని పూర్తిచేసేటట్లు చెయ్యాలి.

(3) వారిని పార్టీలోకి జిల్లాకాన్ఫరెన్సులు జరుపడానికిముందే ఏప్రిల్ 15వ తేదీకిముందే చేర్చుకోవాలి. ఇప్పుడు పరిస్థితులు ఎంతోవేగంగా పరుగెత్తుతున్నాయి. పూర్వం సంవత్సరం ఇప్పుడు ఒకరోజుగాఉంది. కనుక ఇదివరకువలె మిలిటెంట్సును నెలలకొలది సహాయకసెల్లులలోపెట్టి తరిఫీదు ఇవ్వనవుసరంలేదు. 10, 15 రోజుల్లోగూడ పార్టీలోకి వారు ప్రజాసంఘాలలో చేసేపనినిబట్టి పార్టీసభ్యునికి కావలసిన కనీసలక్షణాలుంటే తిన్నగాపార్టీలోకే తీసుకోవచ్చు.

(4) ఈ మిలిటెంట్సును పార్టీలోకి తీసుకున్నపుడు రెండుసమస్యలు ఉద్భవిస్తాయి. ఒకటి వారికి సిద్ధాంతజ్ఞానం ఇవ్వడం; ఇది సిద్ధాంత - రాజకీయబాధ్యత. రెండవది ప్రాక్టికలుపనిలో తర్ఫీదు; ఇది రాజకీయ - నిర్మాణబాధ్యత. ఈరెండు పనులకు రాజకీయ కరపత్రాలను పార్టీకేంద్రం, రాష్ట్రకమిటీలు విరివిగా ప్రచురించాలి; రాష్ట్రకమిటీలు వీరందరిచే పనిచేయించడానికి సెల్లుకార్యదర్శులను తర్ఫీదు చెయ్యాలి.

## (క) ఆర్గనైజర్ల తర్ఫీదు

(1) ప్రస్తుతమున్న రాష్ట్రకమిటీ, జిల్లాకమిటీ సభ్యులు వారివిధులు నెరవేర్చడానికి తర్ఫీదు పొందాలి.

(2) అనుభవము శక్తిగలిగిన జిల్లాకమిటీ సభ్యులను తీసుకొని రాష్ట్రఆర్గనైజర్లుగా తర్ఫీదుఇచ్చి, రాష్ట్రకమిటీక్రింద పనినిచేయించాలి. వీరు సెల్లుకార్యదర్శులకు తర్ఫీదుఇయ్యాలి.

(3) జిల్లాకమిటీసభ్యులకు సెల్లుకార్యదర్శులకు మధ్యతరగతిగా, సెల్లుకార్యదర్శులను కొందరిని తీసుకొని స్థానికఆర్గనైజర్లను (ఫిర్కా) తర్ఫీదు చెయ్యాలి. వీరుసెల్లులు పనిచేసేలా చూస్తూఉంటారు.

(4) అనుభవంగల, శక్తిగలపార్టీసభ్యులను తీసుకొని కొత్తసెల్లులకు సెల్లు కార్యదర్శులుగా తర్ఫీదుఇయ్యాలి.



(5) వివిధ ప్రజారంగాలకు పార్టీఆర్గనైజర్లుగా, ప్రాక్షనునాయకులుగా పనిచేయడానికి కొంతమంది ప్రజారంగాలలోపనిచేసే కామ్రేడ్సును తీసుకొని, ఆయారంగాలకు తగినట్లుగా తర్ఫీదుఇయ్యాలి.

## (ఖ) పార్టీసభ్యులకు రాజకీయతర్ఫీదు.

ఈ రాజకీయతర్ఫీదు (1) రాజకీయ కరపత్రాలు (2) మార్క్సిజం మూలగ్రంథాలు (3) నిర్మాణయుక్తంగా పనిచేయించడం ద్వారా ఇవ్వగలుగుతాం. ఈ మూటిలో ఏదిలోపించినా కమ్యూనిస్టుగా తర్ఫీదు చేయలేం. రాజకీయ కరపత్రాలు లేకపోతే మనరాజకీయపాలసీ సిద్ధాంతికంగాగూడ ఎలాగొప్పదో అర్థంచేసుకోలేరు. మార్క్సిస్టు మూలగ్రంథాలు మినహాయించితే, ప్రతి సమస్యనూ మార్క్సిస్టు దృష్టితో పరిశీలించలేడు. నిర్మాణ యుక్తంగా పని చేయకపోతే, తాను చదివిన సిద్ధాంతాలు ఊహల్లోనే ఉంటాయిగాని సరిగా అర్థంచేసుకోలేడు.

(1) పార్టీ కేంద్రం అప్పుడు ప్రాముఖ్యంగా ఉన్న రాజకీయ సమస్యలమీద రాజకీయ కరపత్రాలను ప్రచురించాలి.

(2) పార్టీకేంద్రం మార్క్సు ఎంగెల్సు లెనిన్ స్టాలిన్‌ల గ్రంథాలనుండి ముఖ్యభాగాలను తీసి 800 పేజీలుగల "కమ్యూనిస్టుపంథా" అనే గ్రంథాన్ని త్వరలోనే ప్రచురించుతుంది.

(3) సోవియటు యూనియన్ కమ్యూనిస్టుపార్టీ చరిత్ర అన్నిభాషలలోనూ ప్రచురింపబడుతుంది. తెలుగులో త్వరలోనే రాష్ట్రకమిటీ ప్రచురింపబోతున్నది.

(4) సోవియటును గూర్చిన పుస్తకాలు ఇంకా విరివిగా ప్రచురింపబడతాయి. సోవియటు వీరయువకులు, వీరనారీమణుల సాహసకృత్యాలను చదివి పార్టీలోకివస్తారు. ఇవి సామాన్యమైన కధలుగావు, సజీవమైన మార్క్సిజం.

(5) కేంద్రపార్టీ లెటరు రిగ్యులరుగా ప్రచురింపబడుతుంది. దీనికి ప్రతి కామ్రేడ్ తమ అనుభవాలను, సమస్యలను పంపుతూఉండాలి. వానికి సమాధానాలు వస్తాయి. అలాగే రాష్ట్రపార్టీ లెటరుగూడ ఇకనుండి రిగ్యులరుగా వస్తుంది.

## (గ) పార్టీసభ్యుల జనరలుబాడీ మీటింగులు

ఇంతవరకూ మనపాలసీ కేంద్రకమిటీనుండి రాష్ట్రకమిటీకి, దానినుండి జిల్లా కమిటీకి, దానినుండి సెల్లుకు వరుసగాపోయేది. ఈపద్ధతి పార్టీ రహస్యంగా ఉన్న రోజుల్లో, రహస్యం కాపాడటానికి అవుసరమయింది. కాని పార్టీ లీగలుగా ఉన్న ఈరోజుల్లో అది అవుసరంలేదు. ఆపద్ధతిని పార్టీపాలసీ కార్యక్రమం సెల్లువరకూ వెళ్ళడానికి చాల ఆలస్యమవుతుంది.

అందువల్ల ఇప్పుడు పట్టణ, ఫిర్కా, పార్టీసభ్యుల జనరలుబాడీ సమావేశాలు తక్కువగా పార్టీసభ్యులున్న తాలూకాల్లో తాలూకా జనరలుబాడీ మీటింగులు నెల కొకసారి రిగ్యులరుగా జరపాలి. దీనిలోకి అప్పుడప్పుడూ సమయాన్నిబట్టి సాను భూతి పరులను పిలవాలి.

దీనిలో ఒక సమస్యనుగూర్చి (ఆహార సమస్య, గాంధీజీ విడుదల) ఒక పార్టీ ఆర్గనైజరు రిపోర్టు ఇస్తాడు. దానిమీద చర్య జరుగుతుంది. చివరకు ఆ స్థానిక పరిస్థితులనుబట్టి జనరలు కార్యక్రమం వేసుకుంటారు. నినాదాలనుగూడ నిర్ణయిస్తారు. తరువాత ఈజనరలు కార్యక్రమాన్ని ఆధారంగాజేసుకొని, సెల్లు మీటింగులలో వివరమైన కార్యక్రమంవేసి ఆసభ్యులకు పని విభజనచేస్తారు. జనరలు బాడీ మీటింగులు సెల్లులస్థానం ఆక్రమించరాదు. జనరల్‌బాడీ మీటింగులు సెల్లు మీటింగులు ఒకదానికొకటి సహాయకరమైనవేగాని వ్యతిరేకమైనవిగాదు.

ఒక సమస్యను అమలు జరిపిన తరువాత, ఆసమస్య నమలుజరుపుటలో జరిగిన పొరపాట్లను రిపోర్టును పార్టీ ఆర్గనైజరు ఇస్తాడు. తర్వాత కార్యక్రమం నిర్ణయించబడుతుంది.

ఈ జనరలుబాడీ మీటింగులలో పీపుల్సువారులోని ముఖ్య విషయాలనుగూర్చి గూడ ఆర్గనైజరు రిపోర్టుఇవ్వాలి. దీనిద్వారా పార్టీసభ్యులందరికీ కేంద్ర పత్రికలోని విషయాలుగూడ తెలుస్తాయి.

జనరలుబాడీ మీటింగులు సమస్యలమీద పార్టీసభ్యులకు విజ్ఞానంకలుగజేసి, ఆసమస్యమీద జనరలు నినాదాలనిచ్చేవనీ, సెల్లులు ఆ నినాదాలను ప్రాక్టికలుగా అమలుజరిపేవనీ గుర్తించుకోవాలి.

(ఘ) గోడవార్తాపత్రికను ప్రతిసెల్లు ప్రతికమిటీ 15 రోజుల కొకపర్యాయ మైనా ప్రచురించాలి.

(1) ఇది పార్టీసభ్యులవిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టడానికి ఉపయోగిస్తుంది.

(2) ఇది వారుచేసేపని పార్టీపాలసీననుసరించి ఉందోలేదో పునర్విమర్శిం చుకోవడాని కుపకరిస్తుంది.

(3) సెల్లు యూనిటు నిర్మాణయుక్తంగా పనిచేస్తూ, ఒకరినుండి మరొకరు నేర్చుకోడానికుపయోగ పడుతుంది.

(4) ఇది సెల్లుయూనిట్లకు ఆర్గనైజరు, ఎడ్యుకేటరుగా పనిచేస్తుంది.

పార్టీ ఆర్గనైజర్లు సెల్లులకు వెళ్ళినప్పుడు గోడవార్తాపత్రిక విషయం కను క్కోవాలి. గోడవార్తాపత్రికను నడిపే విధానాన్నిగూర్చి రాష్ట్రకమిటీ ఒకపార్టీ లెట రును పంపింది.



## 'పీపుల్సువార్'

పీపుల్సువార్ రాజకీయసమస్యలమీద ప్రజలను సమీకరించే పాత్రను నానాటికి చక్కగా నెరవేరుస్తూ బోతూఉంది. కాని రాష్ట్రాలనుండి రాజకీయవార్తల ఉత్తరాలు సరిగా రాకపోవుటచే పార్టీగజెట్టు లాకనిపిస్తుంది. ఇది భారతదేశ పత్రికలలో అన్నిటికన్న ఎక్కువ దేశభక్తిని పురికొల్పే పత్రికయనీ, ఎక్కువ ప్రజాభిమానాన్ని చూరగొన్న పత్రికయనీ చెప్పవచ్చును. కాని ఇది ఉండాలిసినంత తేలికగాను, సూటిగాను వ్రాయడంలేదు.

మేడే కోటాలు (వేలలో)

| | ఇంగ్లీషు | ఉర్దూ | మరాఠీ | హిందీ | గుజరాతీ |
|---|---|---|---|---|---|
| ఇప్పటి సంఖ్య | 16 | 4 | $4\frac{1}{2}$ | 6 | $2\frac{1}{2}$ |
| మేడేకు | 20 | $7\frac{1}{2}$ | $7\frac{1}{2}$ | 10 | 5 |
| చందాదార్లు మేడేకు | 5 | 2 | 1 | 2 | 1 |

(1) పార్టీ బలహీనంగా ఉన్నచోట్లతప్ప మిగతా అన్నిచోట్ల వీధిలో అమ్మకం ఆపివేయాలి.

(2) అప్పుడప్పుడూ కొనేవారిని ఇంటింటికీ తిరిగి అమ్మడంద్వారా రిగ్యులరుగా కొనేవారినిగా చెయ్యాలి.

(3) ఈ విధంగా అమ్మకాన్ని దిట్టపరచి, తరువాత ఎక్కువచెయ్యాలి. ఒక్కకాపీ గూడ అమ్మకుండ మిగిలపోకూడదు. ఒక్కకాపీ గూడ రాజకీయంగా ఫలితం కనబడకుండ వృధాచేయరాదు.

పీపుల్సువార్ అన్నిభాషలు కలిసి మేడేకు మొత్తంకోటా 50000. ఇప్పటి కాగితం ధరలు లెక్కచొప్పున రు 6000 లు నెలకు పత్రిక ప్రచురణలో నష్టం వస్తుంది. పీపుల్సువారు ఒక్కొక్కప్రతికి కాగితానికే 0–1–6 ఖర్చు అవుతుంది. ఈ నష్టాన్ని పార్టీఫండుద్వారానో మరొకవిధంగానో భరించాలి. ఈ పత్రికను పార్టీ ఆర్గనైజరుగా ఉపయోగించుకుంటే, పార్టీఫండునుండి పూడ్చేనష్టానికి ఎన్నోరెట్లు పార్టీలాభం పొందుతుంది. పైజెప్పిన విధంగా రిగ్యులరుగా కొనేవారిని ఏర్పరచితే, వారినుండి కొందరిని మొదట సహాయక సభ్యులుగాను తరువాత పార్టీసభ్యులుగాను అభివృద్ధిచేయవచ్చు. మిగతావారినుండి కనీసం దక్షిణైనావస్తుంది. ఈ విధంగా పార్టీ ఎంతో బలపడుతుంది.

రెగ్యులరుగా కొనేవారిని ఏర్పరచక బజారులోఅమ్మితే పార్టీ పీపుల్సువారులో పెట్టేనష్టానికి ప్రతిఫలం పొందలేదు. పైగా చాలవరకు అమ్మేవారి శ్రమగూడ

వృధాఅవుతుంది. అలా అప్పుడప్పుడూ కొనేవారిలో ఏకొద్దిమందో పార్టీసభ్యులుగా రావచ్చును. చాలమందిని పార్టీసభ్యులనుగా తయారుచేయ వీలుండదు.

అంతేగాక ఇప్పుడు పేపరుకు కరువుగావుంది. ఎంతఖరీదు పెట్టడానికి సిద్ధముగా ఉన్నా, పేపరే దొరకనిస్థితికి వచ్చింది, ఇట్టి సమయంలో వీధి అమ్మకం ద్వారా ఉన్న పేపరును వృధాచేయడమంటే పంచమాంగదళం పనిచేయడమే. ఉన్న స్టాకు అయిపోతే మళ్ళా పేపరు దొరకడం కష్టం.

ఆంధ్రరాష్ట్రానికి ఇంగ్లీషు పీపుల్సువార్‌కు చందాదార్లు మేడేకోటా 1000, మరి 1500 అమ్మకం ఉండాలి. ప్రజాశక్తినిగూర్చిగూడ పైసూత్రాలు అవలంభించాలి. ప్రజాశక్తిమీద రాష్ట్రప్లీనం తీర్మానాన్ననుసరించి పనిచెయ్యాలి. ప్రజాశక్తి చదివే గ్రూపులు ఏర్పరచి చదివించాలి.

## పార్టీఫండు - పార్టీ ఆదాయవ్యయం

ఈ రెండు లక్షలఫండు అఖిలభారత పార్టీ కేంద్రానికి సంవత్సరం ఆఖరి వరకు సరిపోతుందని ఆశించాం. కాని పేపరు ధర విపరీతంగా పెరుగుటవలన ప్లానులు తల్లక్రిందులయినాయి. పేపరుకోసం 2 లక్షల రూపాయలకు పైగా ఖర్చు పెట్టవలసి వచ్చింది.

కేంద్ర, రాష్ట్ర, జిల్లా కమిటీలకు నికరమైన పార్టీఫండు ఏర్పరచకపోవడం పార్టీకి ద్రోహంచేయడమే. ఇదిలేకపోతే అంచనాలు వేయడానికి వీలుండదు. పార్టీకి హటాత్తుగా తగిలేదెబ్బలను తట్టుకోవడానికి వీలుండదు.

ఇప్పటికి ఏరాష్ట్రకమిటీకి జిల్లా కమిటీకినికరమైన పార్టీఫండులేదు. ఆదాయవ్యయాల అంచనా లేదు. (ఆంధ్రకమిటీ జనవరి మీటింగులో అన్ని జిల్లాలకు, రాష్ట్రకమిటీలకు ఈ బడ్జటు అంచనాలు వేసింది) ఈకమిటీలకు వచ్చే ఆదాయంతో పార్టీని నడపడం, పార్టీసభ్యులకు తగినవేతనాలు ఇవ్వడానికి సాధ్యంగాదు. అందుచేత చాలమంది పార్టీసభ్యులు క్షయరోగం పాలబడుతున్నారు. ఇది పార్టీకిద్రోహం చేయడమే. ఈ కమిటీలకునికరమైన పార్టీఫండు ఏర్పరచనిదే, ఖర్చుకు సరిపోయే ఆదాయంగల బడ్జటులుతయారుచేయబడనిదే పార్టీని నిర్మించలేం; పార్టీముందున్న బాధ్యతలను నెరవేర్చలేం. మనపార్టీ అన్నికమిటీలకు కలిసి షుమారు నెలకు రు 75000 మొదలు 100,000 రూ వరకు కావలసి ఉంటుందని కేంద్రకమిటీ ప్లీనం అంచనావేసింది. మనపార్టీసభ్యులు కామ్రేడ్ జోషీ సూచనలప్రకారం ప్రజలమధ్య పనిచేస్తే, ఇంతకు రెట్టింపు వసూలుచేయగలం. నెలకు లక్ష రూపాయలు వసూలు చేయలేకపోతే కేంద్రకమిటీ ప్లీనం ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చలేం.



పార్టీ దేశాన్ని జాతీయసంక్షోభాన్నుండి కాపాడలేదు.

పార్టీని కృంగదీయుచున్న ప్రాప్తకాలజ్ఞత (spontaneity) అనే రాక్షసి మిగతా అన్నిరంగాల్లోకన్న పార్టీఆర్థికరంగంలో ఎక్కువ తీవ్రంగాఉంది. దీన్ని మనంతొలగించి అన్ని కమిటీల ఆదాయవ్యయాలు నిర్మాణరూపంలో పెట్టాలి.

(1) ప్రతి జిల్లాకమిటీ, రాష్ట్రకమిటీ తమతమ ఆదాయాన్ని నికరమైన ప్రాతిపదికమీదఉంచాలి. అవి 1 అణాకుపైగా ఇచ్చే నెలసరి చందాదార్లను ఏర్పరచు కోవాలి.

(2) ప్రతిసెల్లు పార్టీ చందాలను ప్రజలనుండి వసూలుచెయ్యాలి. జిల్లాలో వసూలుచేయబడేచందాలు జిల్లాపార్టీఫండులో చేర్చబడాలి. జిల్లాకమిటీకన్న క్రింద కమిటీలకు ఫండులుండగూడదు. జిల్లాబడ్జటును జిల్లాకమిటీయే నిర్వహించాలి.

(3) ప్రతిజిల్లాకమిటీ, రాష్ట్రకమిటీ మేడేనాటికి తమ నెలసరిగా రిగ్యులరుగా వచ్చే ఆదాయంనుండే, నెలసరి ఖర్చులను భర్తీచేసుకొనేటట్లు తయారుగావాలి.

(4) పార్టీ సభ్యత్వచందా భారతదేశమంతటా 0-2-0 నెలకు విధింపబడాలి. ఆదాయాన్నిబట్టి వాలంటరీగా పార్టీసభ్యులనుండి లెవీలు వసూలుచెయ్యాలి.

పార్టీ ఆర్థిక విషయాల్లో పార్టీకమిటీలు ఈ పైసూచనల నమలు జరిపితే, అఖిలభారత పార్టీ కన్వెన్‌షనులో 5 లక్షలరూపాయల ఫండుకుపిలుపు ఇయ్యవచ్చును.

జాన్యువరిలో జరిగిన రాష్ట్రకమిటీ ఈ ఆర్థికవిషయాలను చర్చించి అన్ని జిల్లాలకు వివరాలతో బడ్జటులను ఏర్పరచింది. పార్టీసభ్యుల వేతనాలనుగూడ నిర్ణయించింది. జిల్లాకమిటీలు వాని ననుసరించి పనిచెయ్యాలి.

## భారతదేశమంతటికీ కోటాలు.

పైన వివరించబడిన రాజకీయ నిర్మాణ నినాదాలు సరిఅయినవయితే మేడేకు ఈ క్రింది కోటాలు పూర్తిచెయ్యాలి.

(1) పార్టీ సభ్యత్వం 9000 నుండి 20000.

| | | |
|---|---|---|
| సెల్లునాయకులు | 2000 | కొత్తవారికి తరిఫీదు ఇవ్వబడాలి. |
| రాష్ట్ర ఆర్గనైజర్లు | 100 | |
| స్థానిక ఆర్గనైజర్లు | 500 | |

(2) కార్మికసంఘాలు 2 లక్షలనుండి 3 లక్షలు. ముఖ్యమైన పరిశ్రమల్లో పనిచెయ్యాలి.

(3) రైతుసంఘం 3 లక్షలనుండి 5 లక్షలు. ప్రతి జిల్లాలోను మిలిటెంట్ల సంఖ్య అంచనావేసి, ఎన్ని స్థానిక సంఘాలు పెట్టాలో నిర్ణయించాలి.

(4) విద్యార్థులు:-ఇప్పుడు పరీక్షలు తరువాత శలవులు వస్తాయిగనుక సభ్యత్వాన్ని ఎక్కువచేయడానికి వీలుండదు. ఇప్పుడు విద్యార్థులలో హోలుసైమర్ల సంఖ్య రెట్టింపుచేయబడాలి. పార్టీసభ్యులసంఖ్య నాలుగురెట్లు చేయబడాలి. శలవులు అయిన తరువాత అఖిలభారత విద్యార్థిపార్టీప్రాక్షను కోటాలను నిర్ణయిస్తుంది.

(5) స్త్రీలు:– ఇప్పుడు మహిళాసంఘాలలో సభ్యులసంఖ్య 26,000 ముఖ్యమైన జిల్లాకమిటీలలో స్త్రీలలోపనికి ఒక ఆర్గనైజరు ప్రతిరాష్ట్రకమిటీక్రింద ఒక ఆర్గనైజరు ఉండాలి.

ఆంధ్రలో పార్టీసభ్యత్వకోటా తప్ప మిగ తాకోటాలన్నీ రాష్ట్రప్లీనంలో నిర్ణయింపబడినవే. రాష్ట్రప్లీనం మేడేకు 1600 పార్టీసభ్యత్వ కోటా ఇచ్చింది. కేంద్రప్లీనంయొక్క కొత్త దృక్పథం ప్రకారం 2500 మంది కోటా ఇచ్చింది.

## అఖిలభారతపార్టీ కన్వెన్షను.

ఈ ప్లీనంచేసిన నిర్ణయాలను ఆచరణలోకి తీసుకువచ్చి, కన్వెన్షను జరపడానికి ప్రాతిపదిక ఏర్పరచడానికి ఇంకా రెండునెలలు ఉంది. కన్వెన్షను మే 6,7,8,9 తేదీలలో బొంబాయిలో జరుగుతుంది.

## ముగింపు

ఈ రిపోర్టు వాస్తవికంగా ఉన్నదని అంగీకరించితే సెప్టెంబరులో జరిగిన ప్లీనం జాతీయసంక్షోభాన్నిగూర్చి ఇచ్చిన నినాదాలు సరిఅయినవనీ, తరువాత జరిగిన ఘటనల వలన అది రుజువైనదనీ తేలుతుంది. ఆహారసంక్షోభంవల్ల జాతీయ సంక్షోభం విస్తరించిందనీ, ఇంకా తీవ్రతరమయిందనీ, గాంధీజీ ఉపవాసంతో క్రొత్తరూపం ధరించిందనీ తేలుతుంది. ఈ కొత్తరూపంలో సామ్రాజ్యవాదం చాల బలహీనపడి ప్రపంచ ప్రజలనుండి, భారత ప్రజలనుండిఇంకా వేరయిందనీ, జాతీయ అంతర్జాతీయ ఐక్యతను సాధించి గాంధీజీని విడుదలచేయించుటద్వారా ఒకపెద్ద అంగ ముందుకు వేయడానికి అవకాశమేర్పడిందనీ తేలుతుంది.

ఈ సంక్షోభదశలో పార్టీఇచ్చిన నినాదాలకు పోనుపోను ఎక్కువమంది ప్రజల, దేశభక్తుల అంగీకారం వస్తూన్నది. విధ్వంస కార్యాలకు వ్యతిరేకంగాను, జాతీయైక్యత వివిధజాతుల స్వయం నిర్ణయసూత్రాల కనుకూలంగాను పార్టీచేస్తున్న ప్రచారానికి ప్రజల, దేశభక్తుల సపోర్టు నానాటికి ఎక్కువఅవుతుంది.

పార్టీపాలసీ పార్టీని ఎంతో అభివృద్ధిచేసింది. మనపార్టీ ఇదివరకెప్పుడూ ఇంత పలుకుబడిగలిగి ఉండలేదు.



"ఐక్యతా లేక సర్వనాశనమా, విజయమా లేక మృత్యువా" అని పార్టీ ప్రజల కిచ్చిన నినాదం నేడుగూడ పనికివస్తుంది.

సంక్షోభారంభంలో మొదటిప్లీనం పార్టీసభ్యులకు ఇచ్చిన ముఖ్యకర్తవ్యం దేశభక్తులలోనూ, ప్రజలలోనూ పార్టీపంథాను ప్రచారంచేయడమే ఈప్లీనం పార్టీ సభ్యులకిచ్చే ముఖ్యకర్తవ్యం. జాతినెదుర్కొన్న ప్రధాన సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలను ఐక్యపరచి కార్యరంగంలోకిదింపి, జాతీయ సంక్షోభాన్నుండి దేశాన్ని రక్షించడమే! కనుక పార్టీసభ్యులు ఓర్పుతో గూడిన నిరంతర కృషివల్ల యీకార్యాన్ని సాధించాలి.

పార్టీ అభివృద్ధి అయి, తనమీద నేడు ఉన్న జాతీయ బాధ్యతలను నెరవేర్చడానికి ఈ క్రింది నినాదాలను అమలు జరపాలి.

(1) గాంధీజీ విడుదల, ఆహారం, అధికధరల అలవెన్సుకోసం ప్రజలను ఐక్యపరచి సమీకరించాలి.

(2) చైతన్యం బొందిన ప్రజాసామాన్యాన్ని ప్రజాసంస్థలలో చేర్చాలి.

(3) ఈ ఉద్యమంలో పైకివచ్చిన మిలిటెంట్సును పార్టీలో చేర్చుకోవాలి. పార్టీని ప్రజాపార్టీగా నిర్మించాలి.

ఈ ప్లీనం సమావేశం పార్టీసభ్యులకు పార్టీపాలసీలో పూర్తి విశ్వాసాన్ని గలుగజేస్తుందనీ, పాలసీ విజయవంతంగా కొనసాగించి విజయం సాధించడానికి ప్రజలను ఆర్గనైజు చేయుటకు పార్టీని నిర్మించుటకు తగినశక్తి నిస్తుందని ఆశిస్తున్నాం.

గత ప్లీనం సమావేశానికి ఈ సమావేశానికి పరిస్థితులలో భేదాలు :—

గతప్లీనం సమావేశం:— (1) పార్టీసభ్యులలో పార్టీ పాలసీయెడల చైతన్య సహితమైన విశ్వాసంలేదు. పార్టీ దెబ్బకాచుకునేస్థితిలోఉంది.

ఈ ప్లీనం సమావేశం:— ఇప్పుడు పార్టీపాలసీ ఆచరణలో పెట్టుటవలన పార్టీ పాలసీలో అనుభవసహితమైన విశ్వాసం ఏర్పడింది. పార్టీ ఇప్పుడు శత్రువుపుమీద దెబ్బ కొట్టే స్థితిలో ఉంది.

అప్పటికన్న ఇప్పుడు పార్టీ సంఖ్యలోను. పార్టీసభ్యుల పార్టీశిక్షణలోను చాల అభివృద్ధి ఉంది.

గతప్లీనం:— (2) అప్పుడు మన వెనుకనున్న ప్రజాసామాన్యం(కార్మికవర్గం తప్ప) మనలను విడిచిపోయింది. ఆగస్టు 9న మనం ప్రజలనుండి వేరువడి పట్లుగా కన్పించింది.

ఈప్లీనం:— ఇప్పుడు పోయిన పలుకుబడిని చాలవరకు తిరిగి సంపాదించుటయేగాక ఇంకా క్రొత్తపలుకుబడినిగూడ సంపాదించాం.

గతప్లీనం:— (3) అప్పుడు దేశభక్తులంతా మనకు వ్యతిరేకంగా ఉన్నారు.

ఈ ప్లీనం:— ఇప్పుడు వారిలో ఒక ముఠా మనతో చేరింది.

గత ప్లీనం:— (4) అప్పుడు దేశభక్తులు పంచమాంగదళం వారినాయకత్వం క్రింద మనలనుఎదిర్చేవారు.

ఈ ప్లీనం:—ఇప్పుడు పంచమాంగదళానికి దేశభక్తులకు మధ్యలంకె తెగిపోయింది. పంచమాంగదళం చాల వేరుపడింది.

గత ప్లీనం:—(5) అప్పుడు ఫేసిస్టురాజ్యాలు దెబ్బతీస్తున్నాయి. రెడార్మీ స్టాలిన్‌గ్రాడువద్దతీవ్రంగా దెబ్బ కాచుకునే యుద్ధాలు చేస్తుంది.

ఈ ప్లీనం:—ఇప్పుడు ఫేసిస్టురాజ్యాలు దెబ్బకాచుకునే స్థితికివచ్చాయి. రెడార్మీనాజీ సైన్యాలనుతీవ్రంగా దెబ్బకొడుతున్నది. ఆఫ్రికాలోగూడ మిత్రసైన్యాలు రోమెలును వెనుకకు తరుముకు వచ్చాయి.

అప్పటికన్న పరిస్థితులు ఇప్పుడు మనకు ఎంతో అనుకూలంగా ఉన్నవి. కాని ప్రమాదంగూడ అంత ఎక్కువగాఉంది. మనపార్టీకి చాల పలుకుబడివచ్చింది. కాని దానిని నిర్మాణరూపంలో పెట్టలేదు. అందువలననే సామ్రాజ్య వాదులను లొంగదీయలేకుండా ఉన్నాం. పార్టీ పలుకుబడికీ దాన్ని నిర్మాణరూపంలో తీసుకు రావడానికీ ఎప్పుడూ తేడా (lag) ఉంటుంది. కాని ఇప్పుడు ఈతేడా చాలఎక్కువగాఉంది. ఇదే మన బలహీనత. మనకున్న పలుకుబడికి నిర్మాణరూపమిస్తే, సామ్రాజ్యవాదులను నిముషంలో లొంగదీయవచ్చు.

రెడ్ ఆర్మీ దెబ్బకాచుకునే స్థితినుండి దెబ్బతీసేస్థితికివచ్చి ప్రపంచ పరిస్థితులలోనే పెద్ద మార్పుతెచ్చించి. మనంగూడ దేశభక్తులను ఆకర్షించి, ప్రస్తుత అనైక్యతను పోగొట్టి ఐక్యతనునిర్మించి, ప్రాప్తకాలజ్ఞతను విసర్జించి నిర్మాణయుక్తంగా పనిచేయాలి. మనం రెడ్ఆర్మీతో చేతులుగలిపి ముందుకు పోవడమా, లేక ఈజాతీయ సంక్షోభంలో ఇంకా లోతుకుపోయి మునిగిపోయి పార్టీజాతీయశక్తిగా నశించడమా అనేది దీనిమీద ఆధారపడుతుంది. ఇప్పుడు పంచమాంగదళానికి ప్రభుత్వానికి మధ్య మనపార్టీతప్ప మరేదీలేదు. ప్రభుత్వం మనపార్టీమీద దాడిసాగించింది. మనం రాజకీయంగాను నిర్మాణంగాను చేసే ప్రతిలోపం ఆధారంగా తీసుకొని ఈ దాడిని తీవ్రతరంచేస్తుందని మరువవద్దు.